THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102047 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H 92

సంపుటి: 19 సంచిక: 38 ** హైదరాబాద్, గురువారం 10-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిభాగం	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

భారత వైద్య విజ్ఞాన పరిషత్తు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

భారత వైద్య విజ్ఞానపరిషత్తు తృతీయ స్నాతకోత్సవము యిక్కడ భారత అంతర్జాతీయ కేంద్రంలో యీనెల 13వ తేది ఆదివారంనాడు జరుగుతుంది. కేంద్ర విద్యామంత్రి, శ్రీ ఎమ్.సి. చాగ్లా స్నాతకోపన్యాసమిస్తారు.

స్వర్గీయ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1931 లో యీ పరిషత్తుకు పాదారంభోత్సవం జరిపారు. ఇంతవరకూ యీ పరిషత్తు 8 మంది గౌరవ విశిష్టసభ్యులనూ, 149 మంది విశిష్టసభ్యులనూ, 58 మంది సభ్యులనూ ఎన్నుకుంది.



20 మంది సభ్యులుగల సిక్కిం ప్రతినిధి వర్గం మూడురోజులమీద పై ప్రాదాబాదుకురాగా ఈ నెల 8న రాష్ట్రసమాచార శాఖ డైరెక్టర్ శ్రీ టి.రామచంద్రరావు సికింద్రాబాదు రైల్వేస్టేషన్‌లో వారికి స్వాగతంచెప్పారు.

దేశీయ పరికరాలతోనే నౌకా నిర్మాణం

శాస్త్రజ్ఞులకు, సాంకేతిక నిపుణులకు రాష్ట్రపతి డా. రాధాకృష్ణ ప్రబోధం

బొంబాయి, ఫిబ్రవరి 9

నూటికి నూరుపాళ్ళు దేశీయ పరికరాలు, విడిభాగాలతోనే నౌకల్ని మన దేశంలో తయారు చేయడానికి శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు శ్రమించాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు కోరారు.

షిప్పింగ్, నౌకా నిర్మాణ వ్యవహారాలకు చెందిన మూడురోజుల సమావేశాన్ని డా. రాధాకృష్ణ నేడిక్కడ ప్రారంభించారు.

నౌకానిర్మాణ రంగంలో గణనీయమైన విజయాలు సాధించడానికి ప్రభుత్వము అన్నిరకాల సహాయమూ అందజేయగలదని తమ ప్రారంభోపన్యాసంలో రాష్ట్రపతి పేర్కొన్నారు. ప్రభుత్వ మద్దతులేనిదే నౌకా నిర్మాణ పరిశ్రమ ముందుకు పోజాలదని ఈ పరిశ్రమవల్ల ప్రభుత్వానికి శ్రద్ధ ఉన్నదనీ కూడా ఆయన అన్నారు. ప్రపంచపారిశ్రామిక రంగంలో ఈనాడు పోటీతత్వం ప్రబలిఉంది. ప్రయివేటు పారిశ్రామికవేత్తలు తమకై తాముగా కావలసినవన్నీ సర్వహితముకురావడము అసాధ్యం. కాబట్టి ప్రభుత్వంచేయూత నిస్తుందిఅని రాష్ట్రపతివివరించారు.

రాష్ట్రపతి భారతీయ ప్రాచీన నౌకాయాన చరిత్రను తమ ప్రసంగంలో ప్రస్తావించారు ఒక దక్షిణ భారత పౌరుడు కౌండిన్యుడనే వ్యక్తి నౌకలో కాంబోడియా వెళ్ళి అక్కడిరాణిని పెండ్లాడి ఉభయదేశాల మధ్య సంబంధాలు ఏర్పాటుచేసినట్లున్న చరిత్ర నాయన ఉదహరించారు. తాను కాంబోడియా పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడి రాజదంపతులు తనతో ముచ్చటిస్తూ తామూ భారతీయులకు తాత్విక వారసులమేనని పేర్కొన్నట్లు కూడా ఆయన ప్రస్తావించారు. జేపాల్గర్ యుద్ధంలో కొన్ని భారత నౌకలు పాల్గొన్న దాఖలాలు కూడా ఉన్నాయని రాష్ట్రపతి అన్నారు.

స్వాతంత్ర్య సంపాదనానంతరము విశాఖపట్నం, కొచ్చిన్‌నగరాలలో భారతదేశం నౌకా నిర్మాణకేంద్రాలు ఏర్పాటుచేసింది. బొంబాయిలోయుద్ధ నౌకలు తయారుచేయబడుతున్నాయి. మున్ముందు నౌకా నిర్మాణ పరిశ్రమ మన దేశంలో పటిష్ఠంగా విస్తరిస్తుందని రాష్ట్రపతి ఆశాభావము వెల్లడించారు.

మహారాష్ట్ర గవర్నరు ప్రసంగం

మహారాష్ట్ర గవర్నరు డా॥ పి.వి. చెరియన్ ప్రసంగిస్తూ భారత దేశ నౌకా చరిత్రతో మహారాష్ట్ర ఎల్లప్పుడూ ప్రముఖ స్థానమే నిర్వహించిందన్నారు. బిటిష్ నౌకాబలములో ఉన్న ప్రముఖమైన ఓడలు చాలవరకు భారత నౌకా నిర్మాణ కేంద్రాలలో నిర్మాణమైనవేనన్నారు. కానిమునపు కొయ్యతో నౌకల నిర్మాణం సాగేది, ఇప్పుడు ఉక్కుతోసాగుతున్నది. కాగా నౌకా నిర్మాణ పరిశ్రమ ఐరోపాలో ముఖ్యముగా బిటన్‌లో కేంద్రీకరించబడిందనే ఆయన ప్రస్తావించారు. తొలుత ఉక్కు పలకల నిర్మించుకోలేని భారత దేశము ఇప్పుడు అనేక

(చిరపేజీ చూడుడు)

కుటుంబనియంత్రణ వ్యాప్తి

అమెరికా సహాయనిధులు

న్యూఢిల్లీ, ఫిబ్ర 9

కుటుంబ నియంత్రణశాఖ కార్యకలాపాల్ని దేశంలో విస్తృతం చేయటానికిగాను భారత దేశానికి అమెరికా ప్రభుత్వం ద్రవ్యరూపంలో యిచ్చిన సహాయనిధిని భారత ప్రభుత్వము వినియోగించుకోలేకపోయింది.

కుటుంబనియంత్రణ పథకము కింద దేశములో 7వేలపైచిల్చాలయాల్ని నెలకొల్పటానికిగాను ఈఅమెరికాసహాయనిధి నిర్దేశించబడింది. అయితే భారత ప్రభుత్వం ఈసహాయానిధినరూపంలో గాక, శస్త్రచికిత్సకు సంబంధించిన పరికరాలు, వాహనాల రూపములోనే కోరింది.

కారణంగా ఈసహాయనిధిని భారత ప్రభుత్వం వినియోగించకుండా నిలిపివేసింది.

(యు-పి-యస్)

తాష్కెంట్ ఒప్పందం చెల్లనేరదని రిట్

పరిశీలన ఫిబ్రవరి 15 కు వాయిదా

న్యూఢిల్లీ, ఫిబ్ర 9

ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య కుదిరిన తాష్కెంట్ ఒప్పందము రాజ్యాంగరీత్యా చెల్లనేరదని ఛాలెంజిచేస్తూ జమ్మూ-కాశ్మీర్‌లోని బహెర్వాకు చెందిన అబ్దుల్ రెహమాన్ అనునాతడు సుప్రీంకోర్టులో దాఖలుచేసినరిట్ పిటిషన్ పరిశీలన ఫిబ్రవరి 15 వరకూ వాయిదా వేయబడింది.

నిన్న రిట్ పిటిషన్ పరిశీలనకు రాగా సుప్రీంకోర్టు నేటికి వాయిదా వేసింది. తిరిగి నేడు కూడా దరఖాస్తుదారుని న్యాయవాది కోరికపై పిటిషన్ పరిశీలన నాబుదాపడింది.

కరాచికి భారతసేనాని

జనరల్ జె.ఎన్.చౌధురి రాక

కరాచి, ఫిబ్ర 9

భారతసేనాని జనరల్ జె. ఎన్. చౌధురి తాష్కెంట్ ప్రకటనను సరించి ఉభయదేశాల సైన్యాల ఉపసంహరణను గూర్చి సంప్రదించుటకు నేడు ఇక్కడికి వచ్చారు.

వీరు పాకిస్తాన్ సేనాని జనరల్ మహ్మద్ ముసాతోసమావేశమౌతారు. జనరల్ చౌధురివెంట ఇద్దరుభారత సీనియర్ సైనికాధికారులు వచ్చారు.

శుక్రవారంనాడు శ్రీ కేవల్‌సింగ్ ఢిల్లీ రాక

మంత్రులస్థాయి సమావేశానికై బహుళా సంప్రదింపులు

కరాచి, ఫిబ్రవరి 9

పాకిస్తాన్‌లోని భారత హైకమీషనర్ శ్రీ కేవల్‌సింగు శుక్రవారంనాడు రైలుదేరి భారత ప్రభుత్వంతో సంప్రదింపులకై ఢిల్లీ వెళ్ళుతారని తెలుస్తున్నది. శ్రీ కేవల్‌సింగు గత రాత్రి పాక్ విదేశాంగమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టో సౌజన్యపూర్వకమైన బర్కానా నుండి తిరిగివచ్చారు. పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ కూడా ఆ పూరిలోనే ఉన్నాడు. వీరిరువురితోను శ్రీ కేవల్‌సింగు చర్చలు జరిపి ఉన్నారు.

తాష్కెంట్ ఒప్పందం అంశాల అమలును గురించిన వ్యవహారాలమీద శ్రీ కేవల్‌సింగు పాక్ నాయకులతో చర్చించారు. ఆయన ఢిల్లీలో కూడా మూడువాల్లు దినాలుంటారని భారత దౌత్యవర్గాలద్వారా తెలుస్తున్నది.

మంత్రులస్థాయి సమావేశానికి సంబంధించిన అరుఅంశాల అజెండాను పాకిస్తాన్ భారతదేశానికి పంపిందట కూడా.

ఇందిరాగాంధి నాయకత్వంలో దేశసమస్యల పరిష్కారం

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ విశ్వాస ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 9

ఆహార క్లిష్టత, పాకిస్తాను-చైనాలతోగల వివాదాల పరిష్కారములాంటి దేశసమస్యల్ని నూతన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వంలో పరిష్కారం కాగలవన్న విశ్వాసాన్ని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు వ్యక్తం చేశారు.

మహిళల నైతిక, సాంస్కృతిక విద్యాభివృద్ధికి పాటుపడే వనితా విశ్రామ్ సర్వోత్సవాలలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఈసమస్యలనుపరిష్కారదిశలో పరిష్కరించబానుకుంటే అసాధ్యమంటూ ఉండబోదన్నారు.

మహిళా సంక్షేమ రంగములో ఈ సంస్థ ఏబది సంవత్సరాలు పూర్తిచేసుకొనగలిగినందుకు రాష్ట్రపతి ఆనందించారు. ఇంకా ముందుగూడా తన కార్యకలాపాల విస్తరించి భారత స్త్రీ, పురుషులకు ఇది సేవచేయగలగాలని శాంక్షించారు పూర్వకాలంలో సమాజంలో స్త్రీలకు పురుషులతో పాటు సమానత్వముండేదని తర్వాత క్రమంగా ఆసమానత్వాలు ఆపాదింపబడినవన్నారు. మహాత్మా గాంధి మహిళా సంక్షేమానికి చాలా కృషి చేశారన్నారు సౌజన్యం స్త్రీలకు సహజమైనదని అదే గొప్ప ఆయుధమన్నారు. మహిళలు ఎట్టి పదవులను, ఉన్నత స్థానాలను అధిరోహించినా వారి స్త్రీత్వాన్నిమరిచిపోరాదన్నారు.

ఈసారి లోకసభకు శ్రీ కృపలానీ పోటీ చేయబోరట

కలకత్తా, ఫిబ్ర 9

ప్రస్తుత లోకసభ సభ్యత్వం కాలము ముగిసిన వెంటనే ఆచార్య కె.బి. కృపలానీ రాజకీయరంగం నుండి విరమించదలుచుకుంటున్నట్లు వదంతి ప్రబలింది. నిన్న ఈ వదంతి విన్న తర్వాత నేను శ్రీ కృపలానీ దాన్ని ఖండిస్తూ ఒక ప్రకటన చేశారు కూడా.

వచ్చే జనరల్ ఎన్నికలకు తాను లోకసభకు పోటీచేయబోనని నిన్న శ్రీ కృపలానీ విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు. మరి రాజ్యసభకు ఎన్నిక అవుతారాఅన్న ప్రశ్నకాయన తాను ఏ రాజకీయ పార్టీకి చెందినవాడనీ తనను ఎవరు రాజ్యసభకు ఎన్నుకుంటారనీఅన్నారు. బెంగాలీవనితను పెండ్లాడి (శ్రీమతి సుచేతా కృపలానీ) వందున బెంగాల్‌తో తనకు కొంత సంబంధము ఉందనీ మరి బెంగాల్ వారెవరయినా నన్ను రాజ్యసభకు పంపగలరా అని శ్రీ కృపలానీ ఛలోక్తిగా అన్నారు.

తాను రాజకీయాలనుండి విరమిస్తానన్న అభిప్రాయాన్ని శ్రీ కృపలానీ ఖండించారు. దేశ శ్రేయస్సుకోసం వారెవరూ రాజకీయాల నుండి విరమించలేరని కూడా ఆయనఅన్నారు, లోకసభకు మాత్రం తాను పోటీచేయననీ స్వతంత్రఅభ్యర్థిగా ఎన్నికల ప్రచారవర్యటనకాదించేటంత ఆరోగ్యస్థితి తనకిప్పుడు లేనీ ఆయన పేర్కొన్నారు.

బియ్యం నిలువ ఏర్పాటుకు లెవీయే ఆచరణీయమైన పద్ధతి

రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ ఎ.సి. సమర్థన

నెల్లూరు, ఫిబ్ర 9

అవసరసమయాల్లో హడుకొవడానికయి నిల్వలను ఏర్పరచుటకుగాను, వీలయినంత త్వరగా బియ్యాన్ని సేకరించడానికి అవరణీయమయిన పద్ధతి లెవీయేనని రాష్ట్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎ- సి- సుబ్బారెడ్డి ఇక్కడ సమర్థించారు. తగినంతగా నిల్వలను ఏర్పరచగలిగి సంవత్సరము పొడవునా ఆహారధాన్యాల సరఫరా చేయడం సాధ్యంకాదని లేనిచో ఇబ్బందులు ఏర్పడగలవన్నారు. అన్ని జిల్లాలలోను నిల్వలు ఏర్పరచబడుతున్నాయని చాదాపు అప్పుడే అన్ని గోదాములు నిండిపోతున్నవని ప్రభుత్వము సేకరించేధాన్యాన్నంతా నిల్వచేయడానికి అదనముగా సౌకర్యాలు కల్పించడానికి గోదాములు నిర్మించబడుతున్నాయన్నారు.

ఈసంవత్సరం పంటలు సరిగావండని ప్రదేశాలలో లెవీని తగ్గించుటకు కలెక్టర్లకు అధికారము ఇవ్వబడిందన్నారు శ్రీ సుబ్బారెడ్డి. ఈనెల 14న హైదరాబాదులో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆహారపంటల పరిస్థితి లెవీకి సంబంధించిన అన్నిఅంశాలు చర్చించబడుతాయన్నారు. ఇంకా ఈ సమావేశములో పశుగ్రాసం సరఫరా కాకటక పాంతాలలో మంచినీటిస్థితి పరిశీలించబడుతుంది. ఈ సందర్భముగా కలెక్టర్లకు సమగ్రమైన ఆదేశాలుఇవ్వబడుతాయి.

నెల్లూరు జిల్లాకు 35వేల టన్నుల బియ్యం సేకరించాలని లక్ష్యం నిర్ణయించబడినా పంటలు తగ్గినందున 25 వేల టన్నులే సేకరించే అవకాశముందన్నారు. నెల్లూరు పెన్నారు డెల్టా మరియు నీటి సౌకర్యాలు సక్రమంగా లభించే ప్రాంతాలలోనే వడ్ల సేకరణ పరిమితం చేయబడుతున్నదన్నారు శ్రీ ఎ.సి.సుబ్బారెడ్డి. ధాన్యసేకరణలో ధనికులకన్నా బీదవారేఎక్కువ తోడ్పడుతున్నారన్నారు.

ఈవారంలో సిక్కిం మహారాజా ఢిల్లీ రాక

గాంగ్‌టక్, ఫిబ్ర 9

సిక్కిం మహారాజా పాల్డెన్ థొండప్ నామ్‌గ్యాల్ ఈవారంలో భారత ప్రధానితోను, ఇతర ముఖ్యులతోను చర్చల నిమిత్తం ఢిల్లీకి వెళ్ళనున్నారు

నిన్న విలేఖరుల గోష్ఠిలో సిక్కిం మహారాజా ఈ విషయము వ్యక్తపరిచారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నే కాక సిక్కిం మహారాజా విదేశాంగ మంత్రి స్వర్ణసింగును కూడా కలుస్తారట.

1950 నాటి ఇండో-సిక్కిం సంధిని సమీక్షించాలని సిక్కిం దర్బార్ ఇటీవల సిఫార్సుచేసిన విషయాన్ని నిన్నటి గోష్ఠిలో సిక్కిం మహారాజా గుర్తుకు తెచ్చారు. ఇతరవివరాలనాయనచర్చించలేదు.

సిక్కింసరిహద్దులలోనాథులా ప్రాంతమంతటా చైనావారు రోడ్ల నిర్మాణములో నిమగ్నులయి ఉన్నట్లు టిబెట్ వైపు నుండి విడులయి సిక్కింలోకి ప్రవేశించిన లడక్ పౌరులు తెలియజేసినట్లు సిక్కిం మహారాజా అన్నారు టిబెట్‌లో ఆహారం సరిగా లభించడం లేదని కూడా ఆ లడక్ పౌరులు తెలిపారట.

క్రీడాసంస్థలకు సాలీనా ఇచ్చే సహాయం

పెంచాల్సిన ఆవశ్యకత కలదని రాష్ట్ర రెవిన్యూ మంత్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 9

జిల్లా ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతుల పంచుతూ నిన్న రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి రాష్ట్రంలోని క్రీడా సంస్థలకు సాలీనా ఇచ్చేదు 3 లక్షలు చాలదని, క్రీడలను శాలూశా, సమితి, గ్రామాల స్థాయిలో ప్రోత్సహించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ కౌన్సిల్ జిల్లాలో స్టేడియమ్‌ల నిర్మాణాన్ని ప్రోత్సహించుకుడటాన్ని ప్రశంసించారు-

మద్యనిషేధంపై చర్చకు ఎ. ఐ. సి. సి. ప్రత్యేక సమావేశము

అప్పటివరకూ నిబంధనల్లో మార్పులు తేవలదని ముఖ్యమంత్రులకు సూచన

జైపూర్, ఫిబ్ర 9

మద్యనిషేధాన్నిగురించిన శ్రీ చంద్రకమిటి నివేదికను పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఎ-ఐ-సి-సి- సమావేశం జరుగగలదని ఈ ఉదయం కాంగ్రెసు కార్యవర్గసమావేశంలో అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ప్రకటించారు. అంతవరకూ రాష్ట్రాల మద్యనిషేధ విధానాల్లో మార్పులేమీ తేవలదని ముఖ్యమంత్రులనాయన కోరారు.

నేడు అసంపూర్ణంగా 40 నిమిషాలపాటు జరిగిన చర్చలో శ్రీయుతులు ఎస్. నిజలింగప్ప, మురార్జీ దేశాయి. ఎస్-కె- పాటిల్, బి-పి-చాళిహా, డి-పి-మిశ్రా పాల్గొన్నారు. పేదవారు బాగుడు అలవాటును మానుకోడానికి వీలుగా కొన్ని చర్యలు గైకొనాలని శ్రీ చాలిహా సూచించారు.

వివిధకమిటీల్లో, ట్రస్టుల్లో స్వర్గీయ లాల్ బహద్దర్ శాస్త్రి స్థానే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని నియమిస్తూ కూడా నేడు కార్యవర్గం నిర్ణయించింది. స్వరాజ్‌భవన్ ట్రస్టుకు స్వర్గీయశాస్త్రి స్థానే కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నియమిపబడ్డారు. ఆ ట్రస్టులో ఈవరకే శ్రీమతి ఇందిరాగాంధి సభ్యురాలు. ఇప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి సభ్యురాలైన సంఘాలు ఇవి:

మౌలానాఆజాద్ సాహిత్యసంఘం, అనిబాబోస్ ట్రస్టునిధి, కాంగ్రెసు పార్టీ కేంద్ర ఎన్నికలనిధి, ఐ-ఎన్-టి-యు-సి కమిటీ, వల్లభాయిపటేల్ స్మారకనిధి.

ప్రస్తుతం కాంగ్రెసు కార్యవర్గములో 8 స్థానాలు, పార్లమెంటరీ బోర్డులో ఒకస్థానం ఖాళీ ఉన్నాయి. వాటి భర్తీవిషయం ప్రస్తావించగా అది కాంగ్రెసు అధ్యక్షుని ఇష్టంమీద ఆధారపడి ఉంటుందని తెలుపబడింది.

నోబెల్ శాంతిబహుమానం

ఈయేడాదికి ఆచార్యభావేపేరు ప్రతిపాదన

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 9

బెల్జియంప్రభుత్వంఅందజేసే 1966 నోబెల్ శాంతి బహుమానం విజేత ఫాదర్ ఫెమిలిక్ పైర్ 1966 నోబెల్ శాంతి బహుమానానికిగాను భారత సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావేపేరును ప్రతిపాదించాడు. కాంగ్రెస్ అధ్యక్షునితో పాటుగానే పంజాబ్, మైసూరు, ఆంధ్ర అస్సాము, మద్రాసు పుదుచ్చేరి ముఖ్యమంత్రులు, శ్రీ ఎస్.కె. పాటిల్, ఫకరుద్దీన్ అహమ్మద్, శ్రీ వి కృష్ణమీనన్‌లుకూడా జైపూర్ చేరారు.

పుష్పక విమానం నుండి లేక ఎరుపు రంగు చీర ధరించి దిగివచ్చిన ప్రధాని శ్రీమతి ఇందిరకు స్వాగతమూ సమర్పణ అనంతరం సేవాదళ వాలంటీర్లు గౌరవవందనం జరిపించారు. బదుగురు బాలికలు మంగళ కలశంతో ఎదురేగి శ్రీమతి గాంధికి తిలకరచనచేసి పుష్పమాలలు వేశారు. విమానాశ్రయము నుండి ఆమె జయజయ ధ్వానాలమధ్య ఓపెన్ కారులో రాజభవన్‌కు వెళ్లారు. మార్గంలో అనేకచోట్ల ఆమె కారును ఆపి ప్రజలు పుష్పగుచ్ఛాలందజేశారు. శ్రీమతి ఇందిరా గాంధితోపాటు అదే విమానంలోఢిల్లీ నుండి విదేశాంగమంత్రి స్వర్ణసింగ్, ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్లానింగుమంత్రి అశోక్ మెహతా, శ్రీ దినేశ్‌సింగ్‌లు కూడా జైపూర్ వచ్చారు.

జైపూర్‌లో శ్రీ కామరాజ్ శ్రీమతి ఇందిరలకు స్వాగతం

జైపూర్, ఫిబ్రవరి 9

జైపూర్‌లో 70వ కాంగ్రెసు మహాసభల నిమిత్తము ఇక్కడికి నేటి ఉదయం విచ్చేసిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు, భారత ప్రధాని శ్రీమతి ఇందిరలకు ఉత్సాహపూర్వకమైన స్వాగతం ఇవ్వబడింది.

సాంగనర్ విమానాశ్రయములో రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ హరిదేవ్ దేశాయి, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తదితర మంత్రులు, పలువురు కాంగ్రెసు ముఖ్యులు శ్రీ కామరాజ్‌కు, శ్రీమతిఇందిరకు స్వాగతము చెప్పారు.

ప్రత్యేక ఐ ఏ ఎఫ్. విమానములో ఢిల్లీ నుండి ప్రధాని శ్రీమతి ఇందిర విమానాశ్రయంచేరుకోగానే "ఇందిరా గాంధి జిందాబాద్" అని నినాదాలు మిన్నంటాయి. రాజస్థానీ సంప్రదాయిక దుస్తులు ధరించిన ఐదుగురు బాలికలు స్వాగత గీతాలు పాడారు విమానాశ్రయానికి పలువురు మహిళలు కూడా వచ్చారు. రాజస్థాన్ గవర్నర్ డా॥ సంపూర్ణానంద్ ప్రధాని ఇందిరకు స్వాగతం తెలిపారు. విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీమతి ఇందిర దేశాన్ని ఎదుర్కొంటున్న అత్యవసరసమస్యలగు ఆహార సమస్య, ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు జైపూర్ కాంగ్రెసు మహాసభ దృఢదీక్షను వెల్లడించగలదని ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ విమానం నుండి దిగగానే రాజస్థానీ దుస్తులు ధరించిన నల్గురుబాలికలు ఎదురేగి హారతి ఇచ్చి నొసట కుంకుమ తిలకముంచి. జేగంటలు మ్రోయించారు. పిమ్మట సేవాదళ వలంటీర్లు గౌరవ వందనం సమర్పించారు.

కాంగ్రెసు అధ్యక్షుని ఊరేగింపు ఈసారి రద్దు చేయబడింది. కాగా శ్రీ సుఖాడియా, శ్రీహర్ దేవ్ జోషి ఇరు ప్రక్కల కూర్చొనగా ఓపెన్ కారులో శ్రీ కామరాజ్ 7 మైళ్ళ మార్గంగడిచి రాజస్థాన్ ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్లారు. దారిపొడువునా గ్రామవాసులు స్వాగత ద్వారాలమర్చాయి. దారివెంటచేరిన ప్రజలు "కామరాజుకు జై" అంటూ నినాదాలు కూడాచారు కాంగ్రెస్ అధ్యక్షునితో పాటుగానే

కాంగ్రెస్‌లో 17.3 మిలియన్‌ల ప్రాథమిక సభ్యులు

నివాళీనగర్, డిసెం 9

కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యత్వము 17 3 మిలియనులు ఉంది. వీరు కాక క్రియాశీలి సభ్యులు 8.32 లక్షల మంది ఉన్నారు.

కిందటేడు జూన్ వెలాఖరునుగల సభ్యత్వపు లెక్కల్నిబట్టి ఈ విషయం వెల్లడించబడుతున్నది.

1964లో కాంగ్రెసు సభ్యత్వము పొందినవారు 53.78లక్షలమంది ప్రాథమిక సభ్యులు 729 మంది క్రియాశీలి సభ్యులు.

విషాహారం తిని ముగ్గురి మృతి

హైదరాబాద్, ఫిబ్ర 9

చిత్తూరుజిల్లా అమిగాని పల్లిలో ఆహారం సమయమైనందువల్ల ముగ్గురు చనిపోయారని తెలుస్తున్నది. ఇదే ఆహారాన్ని తిన్న మరో ఇద్దరు ఆస్పత్రిలో చేర్పబడినారు.

ఎక్కువ బియ్యాన్ని సేకరించాలి

మిగులురాష్ట్రాలకు కాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 9

కేరళలాంటి కొరత ప్రాంతాలకు సరఫరా చేయడానికై బియ్యము మిగులుగాకల రాష్ట్రాలన్నీవీలయినంత అధికంగా బియ్యాన్ని సేకరించాలని కాంగ్రెసు కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

ఆహార వ్యవసాయ సమస్యపై నిర్ణయించిన నాల్గు పేజీల తీర్మానములో ఆహారధాన్యాల దిగుమతులపై ఆధారపడటాన్ని వీలయినంత త్వరగా అంతమొందించాలని కాంగ్రెసు కార్యవర్గం కోరింది. ఈ తీర్మానంవిషయ నిర్ణయ సభ పరిశీలనలోకి వెళ్ళగలదు. ప్రభుత్వము రక్షణతర్వాత వ్యవసాయానికే అధిక ప్రాధాన్యాన్ని ఇస్తుండటాన్ని ప్రశంసించింది. వ్యవసాయంలో అధునిక పద్ధతుల ప్రవేశ పెట్టి ఉత్పత్తిని పెంచాలని రైతులకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని వ్యవసాయ ఉత్పత్తుల ధరలు వారికి లాభపాటిగా ఉండేలా చూడాలని కోరింది. సమాజాభివృద్ధి కార్యక్రమాన్ని విస్తృతం చేసి గ్రామాల జాగరితంచేయాలని కాంగ్రెసు కార్యవర్గం కోరింది.

22 వేల టన్నుల గోధుమ

ఇరాన్‌కు పంపబడేది ఇండియాకు మళ్ళిస్తున్నారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

ఇరాన్‌కు రెండు నౌకల్లో పంపబడుతున్న 22వేల టన్నుల అమెరికా గోధుమను భారత రేవులకు మళ్ళిస్తున్నట్లు తెలుస్తున్నది.

వర్షాభావంవల్ల ఇరాన్‌లో కూడా పంటలుపండక అమెరికా నుండి గోధుమను తెప్పించుకోవలసి వచ్చింది అయినప్పటికీ తమకువచ్చే గోధుమను భారత దేశానికి మళ్ళించడానికి ఇరాన్ ప్రభుత్వం ఔదార్యంగా అంగీకరించింది.

ఈ గోధుమను తిరిగిన విల్ మూతో వారములో భారత ప్రభుత్వ ఇరానుకు అందజేస్తుంది.

దర్శించండి

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

హైదరాబాద్

నేడే ఆఖరి రోజు

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత వైవాహిక జీవితమీ కట్టికారణము వల్ల వైవాహిక పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 45 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన క్రొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును.

సంప్రదించు వేళలు: ఉ॥ 8-00 నుండి 1-00 గం. సా॥ 4-00 నుండి 9-00 గం.

మేనేజర్
కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొకరంజాహిరోడ్,
మోజంజాహిమార్కెట్ వద్ద,
హైదరాబాద్.

కొంటెన పెన్లకొరకు
ప్రభాత్ ఇంక్
Prabhat
తయారీదారులు వర్క్స్, అల్వాల్. (మహారాష్ట్ర)

ప్రకటన

ఇందుమూలమున హైదరాబాద్ జిల్లా చేవెళ్ళ తాలూకా చందాపేట గ్రామనివాసి గెంటి బసప్పగారి కుమారుడు శ్రీ శైలమునకు తెల్యాశేయునదేమనగా నా కుమార్తె యయిన చెంద్రమ్మను నీకు యిచ్చి వివాహం జరిపియుంటిని. తదుపరి రెండు సంవత్సరములు కాపురముచేసి అక్కడినుండి నా కుమార్తెను నా యింట దిగబెట్టి ఒక సంవత్సరంనుండి నీ జాడ తెలియకుండా వుంటున్నావు. కనుక నీవు ఎక్కడవున్నను 15 రోజులలోపువచ్చి నీ భార్యను తీసుకొని వెళ్ళగలవు లేని యెడల నా కుమార్తెకు రెండవ వివాహం చేయగలను. అటుపైన నీకు ఏవిధమైన హక్కువుండదు.

నక్కాకుల లింగప్ప
గోపులారం గ్రామం
చేవెళ్ళ తాలూకా

ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునదేమనగా హైదరాబాద్ చిక్కడపల్లి లో "అనంతభవన్" అనే ఇంటి నెం: 1-8-450 ని శ్రీ ఆర్. విశ్వనాథంగారి భార్య రంగా అండాలమ్మ కె. సత్యనారాయణగారి భార్య హరిప్రియ కీ॥ శే॥ జి రామదాసుగారి దత్తపుత్రుడు శ్రీ గుడిదేవుని శ్రీనివాస్ మొకలగువారు శ్రీ జి. అనంతయ్య మరియు నాగార్డియన్ క్రిందవున మైనర్లు మాస్టర్ జి. శ్రీనివాసులు, జి సత్యనారాయణ మరియు కుమారి పద్మావతిలకు అమ్ముటకు నిశ్చయించుకొని బయానా తీసుకొనియున్నారు.

ఈ అమ్మకమునకు సంబంధించి ఎవరికయిన ఏవిధమైన హక్కు అభ్యంతరం ఆక్షేపణ లున్న యెడల అట్టి వాటిని దిగువ సంతకాదారించిన అడ్డుకు వారంరోజులలోపు అందజేయవలెను. గడువు పూర్తయిన వెంటనే అమ్మకం రిజిష్టరీ పూర్తి చేసుకోబడును తదుపరి ఎట్టి అభ్యంతరములు చెల్లనేరవు.

గుడిదేవుని మల్లయ్య (మల్లేశం)
ఇంటి నెం. 4-6-188, జమాలబస్తి,
న్యూ మోతిమార్కెట్ కు అనుకొని
హైదరాబాద్-(ఆం.ప్ర.)

యూనివర్సిటీల సవరణచట్టాలకు గవర్నర్ ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

వివాదాస్పదమైన ఆంధ్ర, ఉస్మానియా, శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీల చట్టాలను గవర్నర్ ఆమోదించారు. ఈమూడు చట్టాలూ ఫిబ్రవరి 2 నుండి అమల్లోకి వచ్చాయి.

మైసూరు మాజీ ప్రధాన న్యాయమూర్తి మృతి

భోపాల్, ఫిబ్రవరి 9

మైసూరు రాష్ట్ర మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి. అబ్దుల్ ఘనీ 7 వ తేదీ రాత్రి ఎనిపోయారు. ఆయన వయస్సు 80 సం॥

చాంద్రీ విశ్వావసు సం॥
మాఘ కృష్ణ షష్ఠి
రా 3-15 చిత్ర రా 8-50
ఉత్తర 7-7 వరకు
పునః రాత్ర 2-20 మొ: 3-55వరకు
(శాలివాహనశకము:21-11-1887)
10-2-1966 గురువారము

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
10 ఫిబ్రవరి 1966 గురువారం

కాంగ్రెసు మహాసభ

—(o)—

అఖిల భారత జాతీయ కాంగ్రెసు డెబ్బదియవ వార్షిక మహాసభ నిన్న జైపూర్ లో ప్రారంభమైనది. స్వాతంత్ర్యము లభించిన తరువాత చాల సంవత్సరాలకు తిరిగి రాజస్థాన్ రాజధాని జైపూర్ లో అఖిల భారత జాతీయ కాంగ్రెసు వార్షిక మహాసభ జరుగుచున్నది. అఖిల భారత జాతీయ కాంగ్రెసు డెబ్బదియవ వార్షిక మహాసభ యింతకు ముందే అనగా గడచిన జనవరి నెలలోనే జరుగవలసియుండెను. కాని వివిధ కారణాలవలన దాదాపు ఒక నెల రోజులు ఆలస్యముగా డెబ్బదియవ కాంగ్రెసు మహాసభ జైపూర్ లో ప్రారంభమైనది. అఖిల భారత జాతీయ కాంగ్రెసు వార్షిక మహాసభ కాంగ్రెసు కార్యకర్తలందరికిని నూతనోత్సాహాన్ని కలిగించవలసిన సందర్భము; క్రొత్త ఉత్సాహముతో పాటు కాంగ్రెసు కార్యకర్తలకు నూతనమైన ప్రగతి పథాలను చూపించగలిగిన విశాల వేదిక అఖిల భారత కాంగ్రెసు వార్షిక మహాసభ. అందువలన, యీ దృష్టితో, రాజస్థాన్ లోని జైపూర్ లో నిన్న ప్రారంభమయిన అఖిల భారత జాతీయ కాంగ్రెసు డెబ్బదియవ వార్షిక మహాసభ దేశములోని విభిన్న ప్రాంతాల కాంగ్రెసు కార్యకర్తలకు సంతోషకరమయిన సంఘటన యని భావించుచున్నాము.

అఖిల భారత కాంగ్రెసు డెబ్బదియవ వార్షిక మహాసభ మన దేశ చరిత్ర లోను, కాంగ్రెసు సంస్థ చరిత్రలోను ఒక క్లిష్టమయిన దశలో జరుగుచున్నది. స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ తరువాత ఆయన మార్గములోనే మన దేశాభివృద్ధికొరకు, మన దేశములోని వివిధ జటిల సమస్యల పరిష్కారముకొరకు అహర్నిశలు కృషి జరిపిన ధీరుడు లాల్ బహదూర్ శాస్త్రి యీ కాంగ్రెసు మహాసభలకు ఒక నెలరోజుల ముందే స్వర్గీయులైనారు. గడచిన సెప్టెంబరు నెలలో పాకిస్తాన్ తో జరిగిన పోరాటములో స్వర్గీయ శాస్త్రి నాయకత్వాన భారత దేశానికి అపూర్వమయిన సైనిక విజయము లభించినది; అయితే అంతటితో ఆ సమస్య మగియలేదు. శాంతి స్థాపనకొరకు, తాష్కెంట్ లో స్వర్గీయ శాస్త్రి కుదిర్చిన ఒప్పందమును భారతదేశము ప్రయోజనాలకు భంగము కలుగకుండా, పాకిస్తాన్ కుట్రలు ఫలించకుండా అమలు జరుపడము ఒక పెద్ద సున్నితమయిన సమస్య అని చెప్పక తప్పదు. దీనికితోడుగా ఆటుక మ్యూనిస్టు చైనా దురాక్రమణ ప్రమాదము ఉండనే ఉన్నది. మన సరిహద్దులు, స్వాతంత్ర్య పరిరక్షణలో యెంతమాత్రము అలసత్వము వహించడానికి వీలులేని సమయము యిది.

అంతరంగికముగా యీ రోజు మన ఆర్థిక వ్యవస్థ, బహుళః స్వాతంత్ర్యానంతరము యెన్నడులేని, చిక్కులను యెదుర్కొనుచున్నది. ఆహార సమస్య భయంకరముగా నున్నది; ధరలు విపరీతముగానే ఉన్నవి; నిరుద్యోగ సమస్య తీవ్రత తగ్గలేదని చెప్పకతప్పదు; అవినీతి ప్రాబల్యాన్ని గురించిన గుసగుసలు గూడ సన్నగిల్లిపోలేదు. మొత్తము మీద దేశ ప్రజలలో ఒక విధమయిన అసంతృప్తి కనబడుచున్నది. దేశ ప్రజల సమస్యలు, దేశ పరిస్థితి కాంగ్రెసు సంస్థ అంతరంగిక విషయాలలో ప్రతిబింబించడము కేవలము సహజము. ఈ కారణాన కాంగ్రెసులో గూడ అసంతృప్తి, అవైక్యత, ముఠాలు గోచరమగుచున్నవి; అందుచేత నే జైపూర్ కాంగ్రెసు మహాసభల సందర్భాన ప్రచురితమయిన ప్రత్యేక సంచికకు యిచ్చిన సందేశములో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, కాంగ్రెసు ఐక్యతను గురించి ప్రత్యేకముగా ఉద్ఘాటించినారు. దేశ సమస్యలతో తోడుగా, గడచిన సంవత్సరాలలో వలె, అంతర్జాతీయ సమస్యలను గూడ భారత ప్రజలు యెదుర్కొనవలసియున్నది. కొద్దినెలల తరువాత కాంగ్రెసు దేశములో నాలుగవ సాధారణ యెన్నికలలో పాల్గొనవలసియున్నది. ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అభిప్రాయపడినట్లు బృహత్తరమయిన యీ సమస్యలన్నిటిని యెదుర్కొని మనము అభ్యుదయము, శాంతివైపు పురోగమించడానికి జైపూర్ సభలు మార్గాన్ని చూపగలవని ఆశించుచున్నాము.

1,400 మైళ్ళ వేగంగల కన్‌కార్డు విమానం

లండన్, ఫిబ్రవరి 9

బ్రిటన్, ఫ్రాన్స్ ఉమ్మడిగా రూపొందించుతున్న కన్‌కార్డు సూపర్ సానిక్ విమానము గంటకు 1,400 మైళ్లు పోతుంది. ఈవిమానము మొదటి ఆకాశయానము 1968 ప్రారంభంలో జరుగుతుంది. ఈ విమానము నమూనాలో జరిగిన మార్పుల ఫలితముగా సగటున ఒక్కొక్క సీటుకు ఒక మైలు ప్రయాణానికయే ఖర్చు 15 వంతులు తగ్గుతుందని బ్రిటిష్ ఎయిర్ క్రాఫ్ట్ కార్పొరేషన్ ప్రకటించింది. ఫ్రెంచ్ నేషనల్ ఏవియేషన్ కంపెనీతో కలిసి ఈ విమానాన్ని బ్రిటిష్ ఎయిర్ క్రాఫ్టు కార్పొరేషన్ నిర్మించుతున్నది.

పౌ 22,50,00,000లు చేసే 50 కన్‌కార్డు విమానాలను తయారుచేసి ఇవ్వవలసినదిగా ఇప్పటికే ఆర్డరు వచ్చినవి. రెండు కన్‌కార్డు విమానాలను తయారుచేసి ఇవ్వవలసినదిగా ఎయిర్ ఇండియా సంస్థ కోరినది.

+—

తుంగభద్ర డామ్ ఛానల్

హైదరాబాదు, ఫిబ్రవరి

వరంగల్లుజిల్లా. నర్సంపేటతాలూకాలోని పాఖాల సరస్సుక్రిందనున్న తుంగభద్ర ఛానల్ డామ్ పునర్నిర్మాణము-రిపేరుమాడలిగ్-కొరకు, ప్రత్యేక పరోక్ష చార్జీలను కలుపుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 8,61,000 రూపాయల ఖర్చును మంజూరుచేసింది.

విదేశీ వ్యాపారంలో నష్టపోయే దేశాలు

సహాయం చేయుటకు ఐక్యరాజ్యసమితి ఏజన్సీ పథకం

న్యూయార్క్, ఫిబ్రవరి 9

తమ ఎగుమతి సరుకుల ధరలు అంతర్జాతీయ మార్కెట్టులో పడిపోవటం చేత ఇబ్బంది పడుతున్న అభివృద్ధిచెందే దేశాలకు సహాయ పడుటకు ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఒక ప్రతిపాదన చేశారు. ఈ సహాయ కార్యక్రమానికి 300 - 400 మిలియన్ డాలర్లు ఖర్చౌతుందని అంచనా వేయబడింది.

ఇది బ్యాంకు రూపొందిన అధికార పథకం మాత్రం కాదు ఐక్యరాజ్య సమితి వాణిజ్యం, అభివృద్ధి విషయాల కర్చలకు ఐక్యరాజ్యసమితి ఏర్పరచిన సమావేశపు అభ్యర్థనపై ప్రపంచ బ్యాంకు ఉద్యోగులు దీనిని రూపొందించారు.

ఎగుమతుల ప్రోత్సహించుటకు ఒక ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, తాను ఎగుమతి చేసే సరుకుల ధరలు అంతర్జాతీయ మార్కెట్లో తగ్గటంచేత నష్టానికి గురయ్యే దేశాలకు సహాయం చేయుటకు ప్రత్యేక ఏజన్సీని ఏర్పాటు చేస్తారు ఈ ఏజన్సీ ఇట్టి దేశాలకు తక్కువ వడ్డీరేటుకు దీర్ఘకాలికవాయిదాల మీద తిరిగి చెల్లించుటకు వీలుగా అప్పులు ఇస్తుంది.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

సమీక్షా సంఘం నివేదిక ప్రధాన మంత్రికి సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖలో సహాయమంత్రి కార్మికుల ప్రభుత్వ భీమాపథకము సమీక్షా సంఘము అధ్యక్షుడూ అయిన శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్, సమీక్షాసంఘము నివేదికను నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి సమర్పించారు.

ఈ నివేదిక సమర్పించినపుడు, కేంద్ర కార్మిక, ఉపాధికల్పన, పునరావాస కల్పన వ్యవహారాలమంత్రి శ్రీ జగజీవన్‌రామ్, మంత్రులు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, పశ్చిమ బెంగాలు కార్మికమంత్రి శ్రీ విజయ్ సింగ్ నహార్, కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన పునరావాస వ్యవహారాల మంత్రిత్వశాఖలో సహాయమంత్రి శ్రీ ఆర్. జగన్నాథరావు, అఖిల భారత ఉత్పత్తి దార్ల సంస్థ ప్రతినిధి శ్రీ జి. వి. పురానిక్, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ జి. వి. చిట్నిస్ ఈసమీక్షా సంఘము కార్యదర్శి శ్రీ యస్. కె. వాధవాన్ ఉన్నారు.

కార్మికుల ప్రభుత్వ భీమాపథకానికి సంబంధించిన శాసనాలు, నిర్వహణ, వ్యవస్థలకు సంబంధించిన అన్ని అంశాలను ఈ నివేదికలో సమీక్షించారు. సమీక్షాసంఘము మొత్తము 200 సిఫార్సులు చేసింది. కార్మికుల ప్రభుత్వ భీమావ్యవస్థలో శాసన సంబంధమైన, తదితరమైన అనేక మార్పులనుసమీక్షా సంఘము సూచించింది పెద్ద అంశాల తాలూకు సిఫార్సులన్నీ ఏకగ్రీవముగా ఆమోదించబడినవే. భవిష్యత్తులో సాంఘిక భద్రతా చర్యలను రూపొందించడానికి ఈసంఘముకొన్ని సూచనలు చేసింది.

సాంఘిక భద్రతకు సంబంధించిన సమగ్రమైన ఒక కార్యక్రమాన్ని రూపొందించాలనీ, ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకాన్ని ప్రావిడెంట్ ఫండుపథకాలలో చేర్చాలనీ ఈ నివేదికలో పేర్కొన్నారు.

వివిధ రంగాలలోని కార్మికులకు ఈ పథకాన్ని విస్తరింపచేయాలనీ. వైద్య సహాయము, నగదు రూపములో సహాయము చేయాలనీ, రెండు దశలలో సాంఘిక భద్రత దుకాణాలు, సంస్థలు, హోటలు, బొగ్గుగనులు తదితర వృత్తులవారికి కల్పించాలని యీ సంఘము సూచించింది. అన్నిరంగముల ప్రజలకూ వారి వారి కుటుంబాలకూ ఆరోగ్య సౌకర్యాలు, పెన్షను, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలూ కల్పించడానికి ఈ సిఫార్సులు విశేషముగా తోడ్పడగలవు.

బ్రిటన్ నుండి 10 కోట్లు వడ్డీలేని ఋణం

భారతాహార క్లిష్టతను పరిష్కరించేందుకు సంసిద్ధత

లండన్, ఫిబ్రవరి 9

వడ్డీలేకుండా 10 కోట్ల రూపాయల్ని బ్రిటన్ భారతదేశానికి ఋణముగా ఇవ్వడానికి సంసిద్ధతను తెలిపింది.

భారతదేశం ఆహారతీవ్రతను తట్టుకోడానికి కఠినచర్యగా బ్రిటన్ ఈ సహాయాన్ని ప్రతిపాదించింది.

నిన్న కామన్స్‌సభలో విదేశాభివృద్ధి వ్యవహారాలశాఖ మంత్రి అంథోనీ గ్రీన్‌వుడ్ ఈవిషయం వెల్లడించాడు.

భారత ఆహార క్లిష్టతను పరిష్కరించేందుకు సాధ్యమైంత త్వరగా హాయము అందజేసేందుకు బ్రిటన్ కృతనిశ్చయమై ఉన్నట్లాతడన్నాడు. ఈ విషయమై అమెరికా తదితర దేశాలతో కూడా బ్రిటన్ సంప్రదిస్తున్నదని గ్రీన్‌వుడ్ తెలిపాడు.

కేంద్ర పద్ధతిలోనే రాష్ట్రాలలో శాఖల విభజన ?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

కేంద్రములో జాతీయ అభివృద్ధి, సహకారశాఖలు, ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖలో విలీనమవటముతో, రాష్ట్రాల్ని గూడా, ఆరెండు శాఖల్ని ఒకటిగా చేయుమని ప్రభుత్వము ఆదేశించవచ్చని తెలుస్తున్నది.

(యు.పి.యస్.)

వీట్నాం వైసమితిలో శ్రీ పార్థసారథి చర్చలు

ఇండియాకు వ్రాసినహోచిమిన్ లేఖలో ఏముందోనని ఆందోళన

న్యూయార్క్, ఫిబ్రవరి 9

ఐక్యరాజ్య సమితిలోని భారత శాశ్వత ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి, అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డుబర్గును కలిశారు శ్రీ పార్థసారథి నిన్నసమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్ నుకూడా కలిశారు. ఆయన ఢిల్లీలో సంప్రదింపుల అనంతరం తిరిగి న్యూయార్క్ చేరుకున్నారు.

శ్రీ పార్థసారథి ఉథాంట్ తోను, గోల్డుబర్గుతోను జరిపిన చర్చలలో వీట్నాం సమస్య ప్రధానస్థానంవహించినట్లు తెలుస్తున్నది. ఇనీహ సమావేశం తిరిగి ఏర్పాటు చేయడానికి సమితికి అమెరికా ఏవిధంగా సహకరించవలుస్తున్నదీ గోల్డుబర్గు శ్రీ పార్థసారథికి తెలియజరిచారు.

తొలుత ఇక్కడి రాజకీయ వాతావరణం భారత రాష్ట్రపతికి ఉత్తర వీట్నాం అధ్యక్షుడు హోచిమిన్ వ్రాసిన లేఖను గురించి ఉదుటెత్తింది. వీట్నాం శాంతికృషికి ఇండియాపూనుకోవాలనికోరుతూహోచిమిన్ కొత్తగా లేఖ వ్రాసినట్లు తొలి వార్తలు తెలిపాయి. చైనా - ఇండియా సంబంధాల దృష్ట్యా ఉత్తర వీట్నాంపరిస్థితిని బట్టి హోచిమిన్ లేఖను గురించి పలు ఊహాగానాలు చెలరేగాయి కూడా.

ఈలోగా ఢిల్లీనుండివివరాలందాయి. హోచిమిన్ వ్రాసిన లేఖ జనవరి 24 నాటిదనీ అమెరికా బాంబింగ్ తిరిగి ప్రారంభించక ముందే అది వ్రాయబడిందనీ స్పష్టమైంది.

హోచిమిన్ భారతదేశానికి వ్రాసిన లేఖ ఇతర దేశాలకు వ్రాసిన లేఖవంటిదేనా లేక అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ సభ్యదేశాలయిన పోలెండు, కెనడాలకు వ్రాసినలేఖవంటిదేనా అని ఈలోగా భారత దౌత్యనిబ్బందినిసమితి విలేకరులు, ఇతర దేశాల దౌత్య ముఖ్యులు ముమ్మరించి ప్రశ్నించడం ప్రారంభించారు హోచిమిన్ లేఖపట్ల ఆందోళన సమితి వర్గాలలో వ్యక్తంచేయబడింది.

వీట్నాం రంగం:

హోచిమిన్ లేఖాంశాలకు అమెరికా అభ్యర్థన

అమెరికా ఉపాధ్యక్షుని నాయకత్వాన ఆసియాదేశాలకు ప్రతినిధివర్గం వచ్చే సూచన

వాషింగ్టన్, ఫిబ్రవరి 9

ఉత్తర వియత్నాం అధ్యక్షులు డా॥ హోచిమిన్, తమ పలుకుబడిని వినియోగించి వియత్నాం సమస్యపరిష్కారానికి పూనుకొమ్మని భారత రాష్ట్రపతికి వ్రాసినాడని చెప్పబడుతున్న లేఖాంశాలను తెలుపుమని అమెరికా భారత ప్రభుత్వాన్ని కోరినట్లు అమెరికా ప్రభుత్వ అధికారులు తెలిపారు.

డా॥ హోచిమిన్ వ్రాశారని చెప్పబడుతున్న జాబు జనవరి 24వ తేదీన భారత దేశానికి అందినదనీ, ఇట్టి జాబులనే హోనాయి అధినేత పలువురు రాజ్యాధినేతలకు వ్రాశారని చెప్పబడుతున్నది.

దక్షిణ వియత్నాం సేనాని, దక్షిణ వియత్నాం ప్రధాన మంత్రితో, అమెరికా ఉపాధ్యక్షులు వైగాన్ వెళతారని అధ్యక్షులు జాన్సన్ ప్రకటించారు.

ఉపాధ్యక్షులు హ్యూంఫ్రే హంఫ్రీ ఇదేసమయంలో ఐదులేక ఆరు ఆసియా దేశాలకు వెళ్ళవచ్చని వైట్ హౌస్ ప్రతినిధి ఒకరన్నారు.

హ్యూంఫ్రే హంఫ్రీ తప్పక భారత దేశమువచ్చే అవకాశాలున్నాయని వాషింగ్టన్‌లోని రాజకీయవర్గాల వారంటున్నారు.

వియత్నాం నాయకులతో సంప్రదింపులు ముగియగానే, అమెరికా అధ్యక్షుడు జాన్సన్ హోనోలూలూ నుండి బయలు దేరుటకు యేర్పాట్లు జరిగాయి, వీరు లాంసేరాజిబ్సు వెళ్ళి ఉపాధ్యక్షులు హ్యూంఫ్రే హంఫ్రీ కలుసుకొంటారని వైట్ హౌస్ ప్రతినిధి ఒకరన్నారు. వీరు పాకిస్తాన్ కూడా వెళ్ళవచ్చని కూడా ఈ అధికార ప్రతినిధి చెప్పారు.

అమెరికా అధ్యక్షులు హ్రీ,అమెరికా సంచార రాయబారి అవెరెల్ హారిమన్ సైగాన్‌కువెళ్ళి ఉన్నతాధికార ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారనీ, ఈప్రతినిధివర్గం ఐదు లేక ఆరు ఆసియా దేశాలకు కూడా వెళుతుందనీ హోనోలూలూనుండి ఎ.ఎఫ్.పి.వార్తాసంస్థ తెలుపుతున్నది.

అమెరికా అధ్యక్షులు తలపెట్టిన శీఘ్రమైన సాంఘిక సంస్కరణలు దక్షిణవియత్నాంలో అమలు జరుగుటకు అవకాశాలను ఈప్రతినిధివర్గం పరిశీలిస్తుంది. ఈప్రతినిధివర్గంలో అమెరికా వ్యవసాయమంత్రి ఫ్రీమన్ కూడా వుంటారని భావించబడుతున్నది.

ఉత్తరవియత్నాంమీద విమాన దాడులు కొనసాగుతూ వుండాలని దక్షిణవియత్నాం సేనాని గుయోన్ వాన్ థయూ, హోనోలూలూలో ప్రకటించారు. తమ ప్రభుత్వ ప్రతినిధులు దక్షిణవియత్నాం విముక్తిసంస్థ ప్రతినిధులతో సంప్రదింపుల మందిరములో కూర్చొనుటకు ఇష్టపడరని దక్షిణవియత్నాం ప్రధాని, వైమానిక శాఖ వైస్-మార్షల్ గూయోన్ కావో కె ప్రకటించారు.

అమెరికా అధ్యక్షునితో చర్చలు ముగిసిన విదప ఆరిగిన ప్రతికా ప్రతినిధుల సమావేశంలో వీరి ప్రకటన చేశారు. ఉత్తర వియత్నాంలోని హైఫాంగ్‌లోని నౌకా శిక్షణాన్ని, మిలిటరీ స్థావరాల్ని మాత్రమే కాక, ఆదేశాలలో ఉన్న ప్రతి మిలిటరీ స్థావరాన్ని నాశనం చేయాలని వీరన్నారు.

దక్షిణవియత్నాంలోని మిత్ర బలాలను పెంచాలనీ, "ఈశక్తి సంతటినీ మీమీద ఉపయోగిస్తాం నుమా" అని కమ్యూనిస్టులను హెచ్చరించాలని వీరన్నారు.

అమెరికాఅధ్యక్షునితో సమావేశం జరుపుటవల్ల తమ హోదా పెరిగినట్లు దక్షిణవియత్నాం యువవాయకులు భావిస్తారనీ, ఇనుమడించిన శక్తితో వీరు స్వదేశం వెళతారనీ అమెరికా అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

పోపు శాంతి ప్రతిపాదనలు

వియత్నాం సమస్యా పరిష్కారానికి కృషిచేయుటకు తటస్థ దేశాలు రాయబార కమిషనర్‌గా ఏర్పడాలన్న పోప్ పాల్ సూచనను తాము బలపరచలేమని ఆస్ట్రియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు.

ఆస్ట్రియా ప్రభుత్వం ద్వారా కొన్ని తటస్థదేశాలను ఈ విషయములో సంప్రదించటం జరిగింది.

భద్రతాసమితి సంప్రదింపుల ఫలితాలను చూచిన తరువాత, పోప్ పాల్ సూచనను పరిశీలించవచ్చని ఈ తటస్థ దేశాలు అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది.

హోనాయి మీద దాడులకు బ్రిటన్ వ్యతిరేకత

హోనాయి, హైఫాంగ్ వంటి ఉత్తర వియత్నాం నగరాలమీద విమానదాడులను తాము బలపరచమని అమెరికాకు తెలిపినట్లు బ్రిటిష్ ప్రధాని విల్సన్ పార్లమెంటులో ప్రకటించారు.

ఉత్తరవియత్నాంమీద మరింత తీవ్రమయిన చర్యలు తీసుకోవాలని అమెరికాప్రభుత్వంపై వత్తిడి వస్తున్నదనీ, అఖరుకు చైనాకు కూడా యుద్ధాన్ని విస్తరించేయాలని కూడా వత్తిడివస్తున్నదనీ పార్లమెంటులో విల్సన్ చెప్పారు. ఉత్తర వియత్నాంమీద, లోగడవలె విమాన దాడులు జరగటం తమకు ఇష్టమేనని బ్రిటిష్ ప్రధాని ప్రకటించారు. వియత్నాం శాంతిసంప్రదింపులు జరుపుటకే తాము కృషిచేస్తామని కూడా చెప్పారు.

భద్రతాసమితి వియత్నాం సమస్యను పరిష్కరించ గలగడము అనేది సందేహాస్పదం అని ఘనా అధ్యక్షులు ఎన్క్రుమా అన్నారు.

వియత్నాం సమస్యలో ముఖ్య భాగస్వాములయిన దేశాలకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం లేకపోవటం భద్రతాసమితి నిర్ణయం అన్నిదేశాలకూ ఆమోదయోగ్యంగా ఉండదన్న భావముతో తామీ నిర్ణయానికి వచ్చినట్లు తమ ప్రకటనలో ఎన్క్రుమా తెలిపారు.

ఒరిస్సా నుండి కేరళకు బియ్యం సప్లయి

భువనేశ్వర్, ఫిబ్రవరి 9

ఒరిస్సానుండి కేరళకు జనవరి 24 నుండి ఇప్పటివరకు 11 వేల టన్నుల బియ్యం పంపబడ్డాయి.

కేరళలో ఆహార పరిస్థితిని తట్టుకొనానికి కేంద్ర ఆదేశానుసారం ఈ బియ్యాన్ని ఒరిస్సా ప్రభుత్వం కేరళకు పంపింది. ఈవారంలో మరో 4 వేల టన్నుల బియ్యాన్ని ఒరిస్సానుండి కేరళకు పంపుతారు.

గుజ్జాసేకరణ పథకం క్రింద ఒరిస్సాలో మొత్తం 60 వేల టన్నుల బియ్యం సేకరింపబడినట్లు అధికారిక్యా తెలుస్తున్నది. అసలు 3 లక్షల టన్నుల బియ్యం సేకరణ జరుగాల్సి ఉంది.

మేడారంలో సమ్మక్క జాతర

వరంగల్, ఫిబ్రవరి 9

వరంగల్ జిల్లా ములుగు ప్రాంతములో అరణ్య మధ్యంలో ఇక్కడికి 80 మైళ్ళ దూరాన గల మేడారము వద్ద ఈవేళ సమ్మక్క జాతర ప్రారంభమైంది. ఇది మూడు దినాలు సాగుతుంది, దాదాపు మూడు లక్షల మంది యాత్రికులు ఈ సమ్మక్క జాతరకు హాజరవుతూ ఉంటారు. కాలినడకన, ఎద్దుబండ్లపైన, ఆర్. టి. సి. బస్సులలోను, జీపులు, కార్లలోను గతనాల్గు దినాలుగా యాత్రికులు మేడారము చేరుకోడం ప్రారంభించారు.

జాతరకు ముందు రోజు కోయ పూజారి దగ్గరి ఒక గుట్టమీదికి వెళ్ళి ఒక వెదురుకర్ర వెంట తెస్తాడు. ఆ వెదురులో ఏదో రహస్యం యిమిడి ఉందని నమ్మిక. ఆ వెదురు కర్రను ఒక వేదికమీద ప్రతిష్ఠించి సమ్మక్కను ఆవాహన చేస్తారు. యాత్రికులు పరిసరాలలోని జంపన్న వాగులో స్నానాలుచేసి సమ్మక్కను అర్చిస్తారు.

పౌష్య అమావాస్య అనంతరం మాఘమాసంలో మూడో బుధవారం వాడు రెండేళ్లకొకసారి జరిగే తన జాతరకు తప్పక హాజరయ్యే భక్తుల కోరికల్ని సమ్మక్క తీరుస్తుందని అంటారు.

శ్రీకాకుళంజిల్లాకు లెవీ ఉత్తర్వు వర్తింపజేయరాదని మెమోరాండం

హైదరాబాద్, ఫిబ్రవరి 9

శ్రీకాకుళం నుండి లోక సభకు ఎన్నికయిన శ్రీ బి. సత్యనారాయణదొర ముఖ్యమంత్రి శ్రీ బాను ప్రకాశ్ నందరెడ్డికి ఒక విజ్ఞాపన పత్రము సమర్పిస్తూ ధాన్యం సేకరణ ఉత్తర్వును శ్రీకాకుళం జిల్లాకు వర్తింపకుండా చేయాలని కోరారు.

'సాగర్ నిర్మాణము పట్ల డా॥ కె.ఎల్. రావు సంతృప్తి

విజయవాడ, ఫిబ్రవరి 9

నాగార్జునసాగర్ డామ్ మీదనిర్మాణం సంతృప్తికరంగా సాగుతున్నట్లు కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖ సహాయమంత్రి డా॥ కె. ఎల్. రావు ఇక్కడ అభిప్రాయం వెల్లడించారు.

డా॥ రావు గతనారములో నాగార్జునసాగర్ డాం ప్రాంతాన్ని సందర్శించి పని ప్రగతిని పరిశీలించారు ప్రస్తుతపు పనివేగాన్ని నిలబెట్టగలిగితే ఈయేడాదిలో జూన్ నెలలో నేదారావు 3 లక్షల ఎకరాలకు నీరు అందివ్వవచ్చునని డా॥ రావు అన్నారు

అనుకున్న ప్రకారం డాం ఎత్తుతగ్గుస్థాయిని చేరుకోడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంనుండి అవసరమైనధనాన్ని సంపాదించుకోవాల్సి వుంటుందని కూడా డా॥ కె ఎల్. రావు ప్రస్తావించారు. నాగార్జునసాగర్ నిర్మాణానికి అవసరమైన నిధుల్ని ప్లానింగ్ కమిషన్ కేటాయిస్తున్నదన్న ఆశాభావాన్ని కూడా డా॥ కె. ఎల్. రావు వ్యక్తపరిచారు.

పంజాబ్‌లో బ్రాహ్మణ కాందిశీకులకు పునరావాసం

చండీగఢ్, ఫిబ్రవరి 9

వర్తక వాణిజ్యాలలో లైసెన్సులు, పర్మిట్లు ఇవ్వటములో బ్రాహ్మణ కాందిశీకులకుప్రాధాన్యమివ్వటానికిపంజాబ్ ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ విషయములో త్వరలోనే ఒక అధికార ప్రకటన వెలువడగలదని అధికారవర్గాలు తెలుపుతున్నాయి.

(యు.పి.యస్)

వేలము ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా అటవీ శాఖ (కరీంనగర్ తూర్పు) దివిజను తుఫాను గాలివలన పడినటువంటి కర్ర మరియు ఇప్పుచేయబడిన కర్ర మేలురకపు చేకు మరియు ఇతర జాతి కలప ఈ దిగువ సంతకాదారించిన తేదీలలో ప్రభుత్వ డిపోలలో బహిరంగ వేలములో అమ్మబడును, మరియు అవసరమైనచో మరునటి దినంకూడా వేలంచేయబడును.

డిపోపేరు	తేది	సమయము	చేకు మరియు ఇతరములు
మహదేవ్‌పూర్	12-2-66	మ॥ 12-00	6065 Cft.

ఇతర వివరములు కరీంనగర్ తూర్పు అటవీ శాఖాధికారి కార్యాలయం నుండి పొందవచ్చును.

ఎ. వి.

గొప్ప వేలం అమ్మకం

గాంధీభవన్ ఎదుట ముకరంజాహిరోడ్ ఎస్టేట్ నెం: 88 విస్తీర్ణంగల భవనపు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డుకు చెందిన వస్తువులను 18-2-1968 ఆదివారం ఉ॥ 10-0 నుండి మరియు అదేరోజు సా॥ 8-30 నుండి హైదరాబాద్ చందూలాల్ బారాదరిలోను వేలం వేయబడును.

ఏడు చింతచెట్లు 120 కొబ్బరిచెట్లు ఒక సంవత్సరం కౌలుకు మరియు 6 మామిడిచెట్లు రెండు కొబ్బరిచెట్లు కోయుటకు వేలం వేయబడును.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

ఫోన్: 44111

లివర్ వ్యాధి ప్రమాదమునుండి ఇతనిని కాపాడండి

ఇందుకు తగిన చికిత్స



బిడ్డల యొక్క లివర్ మరియు స్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.

జిమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంబకోణం; తిరుచిరాపల్లి-2; విజయవాడ-3; విజయనగరం-2.

IV/15/5 TB

మీ దంతములు తెల్లగాను మరియు చిగుళ్ళు ఆరోగ్యవంతముగాను వుండుటకు

వైద్యనాథ్

ఎరుపురంగు పండ్లపొడినే వాడండి

వైద్యనాథ్ ఆయుర్వేద్ భవన్ ప్రైవేట్ లి.

AA

నాన్నా ఇవుగో నీ కోసమే తెచ్చాను స్కూలునుంచి ప్యారీ మిఠాయిలు

గడుసువాడె చిన్నవాడు! స్కూలు రిపోర్టు చూసి తిట్టకుండా ఉండడానికి మంచి ఉపాయమే కనిపెట్టాడు. కారణమేమైతేనేమి, చిన్నా పెద్దా కూడా రుచికరము పుష్టికరము అగు ప్యారీ మిఠాయిలు అనివార్యమని తెలుసుకున్నారు. చిల్లరగానో లేక అందంగా అచ్చువేయబడిన ప్యాన్సీ డబ్బాలలోనో కొనండి. పంచుకుని తినండి. ప్యారీ మిఠాయిలతో జీవితం చాల వినోదమయం.

Parry's

ప్యారీస్ విశిష్టరకపు మిఠాయిలను తయారుచేయువారు

ఇవి వాడారా: ల్యాక్టో బాన్‌బాన్స్ మిల్క్ టాఫీ ఆంజర్ క్యాప్స్ లెమన్ బార్లీ కోకోనట్స్

ప్యారీస్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు

IWT/PRS/349



హైదరాబాద్-ఎ

శుక్రవారం ఫిబ్రవరి 11

405.4 మీ(740 కిలో సై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-0 తె-వా, 7-15 బ్రహ్మకమల 7-30 గాంధీమార్గం 7-45 నిహెచ్. భీమశంకరరావు, ఖయాల్ 8-00 అం-వా. 8-15 సంకీర్తనము, 8-30 శ్యామశాస్త్రి శిష్యులు నిలయవిద్వాంసులు.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-15 పరిసారసమాప్తి.

12-30 శాస్త్రీయుల శాస్త్రీయకమము. 1-00 వనితావాణి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 నాట్యావరణ సూచన, 2-01 చిత్ర సంగీత 2-10 ఉ-వా, 2-20 లక్ష్మీశంకర్ విద్వాన్‌గోఖ్లె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం యమ్. వెంకటగోపాలము 5-50 పద్య పఠనం 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ). (హైదరాబాదు, కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థులరేడియో గోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి రూపకం 7-45 మండా బలరామశర్మ. 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా. 9-30 సాహిత్యనందిని 10-00 నిహెచ్. భీమశంకరరావు ఖయాలు 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 2-10 కె. యస్. ఆర్. బాలకృష్ణశాస్త్రి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె. 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె. 9-15 పోకస్, 9-30 హైదరాబాదు ఎ వలె, 10-00 కె. యస్. ఆర్ బాలకృష్ణశాస్త్రి 10-30 హైదరాబాదు ఎ వలె 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 విద్వత్ సంగీతం 7-20 గాంధీమార్గము 7-45 వి. లక్ష్మి 9 00 అం-వా 8-15 హిం-వా, 8-30 హైదరాబాదు ఎ వలె.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు. 12-05 రాష్ట్రగానం 12-15 వార్తలు-వ్యాఖ్యలు, 12-30 శాస్త్రిల కార్యక్రమము. 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 అం-వా 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 పద్యపఠనం 6-00 అం-వా, 6-05 వాద్యబృందం, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 గ్రామస్థులరేడియో గోష్ఠి 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు, 7-30 జయభేరి రూపకం 7-45 సంగీత కచేరి 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా 9-15 ఫోకస్, 9-25 విరామసంగీతం 9-30 సాహిత్యనందిని సాహిత్య సంచికా కార్యక్రమము పానుగంటివారి హాస్యావహాసాలు ప్రసంగం యస్. గురుప్రసాదరావు. స్వీయకవిత సుబ్బన్న శతావధాని 10-00 వి. లక్ష్మి 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

కలకత్తాకు అమెరికా ధాన్యం నౌకలు

కలకత్తా, ఫిబ్రవరి 9

పి. ఎల్. 480 ప్రకారం 25వేల టన్నుల ఆహారధాన్యాల్ని అమెరికా నుండి కొనితెచ్చిన నాల్గు నౌకలు గత వారం దినాల్లో కలకత్తా రేవుకు చేరినట్లు అమెరికా సమాచారశాఖ ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

మరికొన్ని దినాల్లో 65వేలటన్నుల ధాన్యంతో మరికొన్ని నౌకలు కూడా కలకత్తారేవుకు రానున్నాయి.

పి. ఎల్. 480 ప్రకారం అందిస్తున్న ఆహారధాన్యాలతో తొలి నౌక బొంబాయికి రేవు చేరనున్నది.

లడఖ్ మండలంలో అణుధూళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

లడఖు (జమ్మూ-కాశ్మీర్) మండలంలోని డోడా పర్వతశ్రేణుల్లో అచ్చటచ్చట అణుధూళి కనుగొనబడింది.

కొంతకాలం క్రితము సింకియాంగ్ మండలంలో చైనావారు జరిపిన అణువిచ్ఛేద ప్రయోగాల ఫలితంగా అణుధూళి నలుదిశలకు వెదజల్లబడిందని, డోడా పర్వతశ్రేణుల్లో కనుగొనబడిన అణుధూళి ప్రయోగాలకు చెందినదే నని గుల్మార్గు కాస్మిక్ పరిశోధనా కేంద్రంవారు తలంచుతున్నారు.

ఇదివరలో జమ్మూ-కాశ్మీరు ప్రాంతములో పలుతావుల్లో రేడియో ధార్మికశక్తిగల రజను కనుగొనబడిందని, ముఖ్యంగా 13 వేల అడుగులు ఎత్తుననున్న ఖలాన్ మర్గు ప్రాంతము నుంచి పరిశోధనలకుగాను తీసుకురాబడిన మంచులో రేడియో ధార్మిక శక్తి ప్రభావం కనిపించిందని తెలుస్తున్నది.

మూడు నెలలక్రితం, మధ్య సైబీరియానుంచి ఉత్తర కాశ్మీరుకువలస వచ్చిన శీతాకాలపు పక్షులు రేడియో ధార్మికశక్తి ప్రభావానికిలోనై ఉన్నట్లు నిర్ధారణ చేయబడింది. అనగా ఇవిఅణు ప్రయోగాలు జరుగుతున్న తావునుంచి వలసొచ్చాయన్నమాట.

నాగవిప్లవ నాయకులతో శ్రీమతి ఇందిర చర్చలు

ఢిల్లీలో ఫిబ్రవరి 18, 19 తేదీలలో సంప్రదింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

రహస్య నాగవిప్లవ నాయకులతో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈనెల 18, 19 తేదీల్లో సమావేశము జరుపగలరని తెలుస్తున్నది. నాగరాష్ట్ర శాంతి బృంద సభ్యులగు అస్సాంముఖ్యమంత్రి శ్రీ బి.పి. చాలిహా, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణకూడా ఈసమావేశంలో పాల్గొంటారని తెలుస్తున్నది.

నాగవిప్లవ ప్రతినిధివర్గం ఢిల్లీకివచ్చి ప్రధాని ఇందిరతో సమాలోచనలు సాగిస్తుంది ఈ ప్రతినిధివర్గం పరిశీలనకొత్తగా ఏర్పాటవుతున్నట్లు కూడా శిలాలిహా గతరాత్రి అన్నారు.

శ్రీ చాలిహా గతరాత్రి దండం మీదుగా జైపూరు కాంగ్రెసుమహాసభలకు వెళ్ళారు. ఆయన జైపూర్ సభల అనంతరం అస్సాం తిరిగివెళ్ళి కోహిమాలో నాగనాయకుల ప్రతినిధి వర్గాన్ని వెంటబెట్టుకొని ఢిల్లీకివేస్తారు. ఈ ప్రతినిధివర్గముతోపాటే రెవరెండ్ మైకేల్ స్కాట్ కూడా ఢిల్లీ వెళ్తాడట. ఢిల్లీలో శ్రీ జయప్రకాశ్ కలుస్తారు.

ఇటీవల మణిపూర్, అస్సాం సరిహద్దుల్లో నాగవిప్లవకారులు తిరిగి హింసాచర్యలకు పూనుకోడం గురించి ప్రస్తావించగా శ్రీ చాలిహా రహస్యనాగ అగ్రనాయకులు ఈ హింసాచర్యలకు ఆమోదించి ఉంటారని తాను భావించడంలేదనీ ఏవోస్వల్ప ముఠాలు ఈచర్యలకు పూనుకొని ఉంటాయనిశిలాలిహా అన్నారు.

శ్రీ చాలిహా ప్రయాణంచేసిన విమానంలోనే త్రిపురాముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్ కూడా జైపూరువెళ్ళారు.

లీప్జిగ్ పారిశ్రామిక ప్రదర్శనం

భారతదేశం పాల్గొనుటకు ఏర్పాట్లు

బొంబాయి, ఫిబ్రవరి 9

లీప్జిగ్ తూర్పుజర్మనీ పట్టణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శనంలో భారతదేశము కూడా పాల్గొంటున్నది. మొత్తం 75 దేశాలనుండి పదివేలమంది పారిశ్రామికులు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారు. ప్రదర్శనం పదిరోజులపాటు జరుగుతుంది.

ప్రదర్శనం 8,45,000 చదరపు మీటర్ల ఆవరణలో జరుగుతుంది. భారతీయ పారిశ్రామికవేత్తలు సుమారు 200మంది దీనిలో పాల్గొంటారని, వారికిగాను 1,100 చదరపుమీటర్ల స్థలాన్ని తీసికున్నది. ఇందులో 60 వంతుల స్థలం ఇంజినీరింగు పరిశ్రమలకు కేటాయించబడింది. మిగిలినది నిత్యజీవితావసర వస్తువులకని కేటాయించారు.

గత 12 సంవత్సరాలుగా భారతదేశం లీప్జిగ్ ప్రదర్శనంలో పాల్గొంటున్నది.

అందరికంటె పెద్ద ప్రదర్శనం రష్యాదే నిర్వహించబడుతుంది.

లీప్జిగ్ కళాప్రదర్శన

గత సంవత్సరం నిర్వహించబడిన లీప్జిగ్ పుస్తక కళాప్రదర్శనములో బరోడా లలితకళల కళాశాలకు చెందిన శ్రీ జయంత్ పారిఖుకు స్వర్ణపతకము, బొంబాయికిచెందిన శ్రీ అదుమ్ జానాకుర జత పతకమూ, లభించాయి. మద్రాసుకు చెందిన శ్రీ వరదరాజన్, రాజస్థాన్‌కు చెందిన శ్రీ వై. కె. శుక్లాకు, బొంబాయికి చెందిన బదరీనారాయణ్‌కు డిప్లామాలు లభించినట్లు. బొంబాయిలోని తూర్పు జర్మనీ వాణిజ్య ప్రతినిధి చెప్పారు.

అకాలీ, సిక్కునాయకులతో ప్రధాని ఇందిర చర్చలు

పంజాబీ సుబా డిమాండుపై

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

పంజాబీ సుబాకై ఆందోళన జరుపుతున్న అకాలీ నాయకులతో చర్చించటానికి భారతప్రధాని శ్రీమతిఇందిరాగాంధి అంగీకరించింది.

పంజాబీ సుబానుకోరుతూ కొందరు అకాలీ నాయకులు, చేస్తున్నశాంత్యాతారహితమైన ప్రసంగాల్ని ప్రకటనలు, ఫలితంగా వికృతంగా మారుతున్న పరిస్థితుల్ని దృష్టిలోపెట్టుకొని, అసమస్యను పరిష్కరించటానికి శ్రీమతి ఇందిరాగాంధీ నిర్ణయించింది. ప్రత్యేక ప్రతిపత్తిగల స్వాతంత్ర్య సిక్కుస్థానే మన లక్ష్యమంటూ. అకాలీదళ నాయకుడు మాస్టర్ తారాసింగ్ సిక్కుల్ని రెచ్చగొడుతూచేసిన ప్రసంగాల్ని ఇటీవల, పార్లమెంటులోని కొందరు పంజాబ్ సభ్యులు ప్రధానిదృష్టికి తీసుకురావటం జరిగింది. ఈవిషయంగా అకాలీనాయకులతో వారి సమస్యల్ని కూర్చి చర్చించటానికి, వారికి అభ్యంతరం లేకపోతే అయా వర్గాలవారి వాదనలపైన అభిప్రాయాలపైన పరిశీలనలు జరపటానికి ఉన్నత ప్రమాణంలో ఒకసంఘాన్ని నియమించటానికితనకెటువంటి అభ్యంతరంలేదని శ్రీమతి ఇందిరాగాంధీ ఆసభ్యులకు తెలియచేసినట్లు తెలుస్తున్నది.

పంజాబును భాషాప్రాతిపదికగా విభజించటానికి వీలులేదన్న పంజాబు ముఖ్యమంత్రి శ్రీ రామకిషన్ ఇటీవల చేసిన ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ, గత సెప్టెంబరు మాసములో అకాలీకిచ్చిన వాగ్దానానికి ప్రభుత్వం భంగం కలిగించదని, అయావర్గాలవారితో తాను చర్చలు జరిపి త్వరలోనే ఒక నిర్ణయానికి రావటం జరుగుతుందని కానిబాధ్యతారహితమైన ప్రసంగాలను ప్రభుత్వం సహించబోదని ప్రధాని వెల్లడించింది.

మాస్టర్ తారాసింగు అతడి అనుచరులు చేస్తున్న ప్రసంగాల్ని వారి చర్యల్ని ప్రభుత్వం నిరంతరం కనిపెట్టి వుందని, అవసరమైతే అట్టరీత్యా తగుచర్య తీసుకోవటం జరుగుతుందని పంజాబ్ ప్రభుత్వవర్గాలు తెలుపుతున్నాయి.

(యు.పి.యస్.)

17వ సంయుక్త వారం

అనుపమానమైన అనుమానాస్పదములలో నిండిన చిత్రం.

ఎన్. ఎన్. సిప్పీ వారి.

గుమ్నామ్

(ఈస్ట్‌మన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

ప్రకాష్ గుల్బర్గా — అమర్ చాయా జాల్నా

శారద-నాందేడ్ విజయ రిలీజ్

నేడే చూడండి!

కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్-వరంగల్

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్ అనిల్ ప్రభాస్ ఎంటర్ ప్రైజెస్ -విడుదల నవయుగ

8వ సంయుక్త వారం

కిరన్ ప్రొడక్షన్స్:

నీలాఆకాశ్

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: రాజేంద్ర భాటియా

సంగీతం: మదన్ మోహన్

తా॥ మాలాసిన్హా, ధర్మేంద్ర, మెహమూద్, శశికళ.

ప్యాలెస్-హైదరాబాద్

మినర్వా-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30

లిబర్టీ రఘువీర్ చిత్రామందిర్ నాందేడ్ పర్భణి

అప్సర న్యూమదన్ చిత్రలేఖ పౌరంగాబాద్ గుల్బర్గా ఎం. బీదర్

-కపూర్‌చంద్ అండ్ బదర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

గౌరి ప్రొడక్షన్స్.

లోగుట్టు పెరుమాళ్లు కెరుక

(తెలుగు)



దర్శకత్వం: కె. ఎస్. ఆర్. దాస్

నిర్వాహణ: యస్. భావనారాయణ

నిర్మాత: వై. వి. రావు

సంగీతం: కోదండపాణి

తా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

2వ వారం: మార్కండేయ-వరంగల్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

3వ వారం

"ది డ్రమ్స్ ఆఫ్ డెస్టినీ"

లిబర్టీ-లిబర్టీ బాగ్ హైదరాబాద్

రోజు 3 ఆటలు: 8-30, 6-30, 9-30

నైజామ్, ఆంధ్రాలోని థియేటర్ల బుకింగ్‌కు సంప్రదించండి: శ్రీ బాలాజీ పిక్చర్స్, 5-రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నేడే ఆఖరి రోజు

కె. ఆర్. ఫిల్మ్స్:

రుస్తుమే హింద్

తా॥ దారాసింగ్, ముంతాజ్, కె. యస్. సింగ్, శ్యామ్‌కుమార్, మోహన్ చోటి, మారుతి, హెలెన్.

దర్శకత్వం: కేదార్ కపూర్ — సంగీతం: హన్సరాజ్ బెహల్

రాయల్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

కీ॥ శే॥ లాల్ బహదూర్ శాస్త్రి అంతిమ యాత్రా దృశ్యముల వార్తాచిత్రం మనోహర్ టాకీస్‌లో ప్రదర్శించబడుతున్నవి.

రేపటినుండి: ప్రకాశ్-హైదరాబాద్

—సినీ కార్పొరేషన్ రిలీజ్

4వ సంయుక్త వారం

అధునాతన నృత్యాలు సాహస కృత్యాలుగల చిత్రం.

సువర్ణా ఫిల్మ్స్:

ఆటబొమ్మలు

(తెలుగు)

తా: ఎస్. వి. రంగారావు, శాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దర్శకత్వం: జి. విశ్వనాథం — సంగీతం: కోదండపాణి

దీపక్ హైదరాబాద్ * నటరాజ్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30

మరియు రాజరాజేశ్వరి - వరంగల్

-ఎస్. ఎస్. ఎ.పి. రిలీజ్

రేపే మ॥ 12-30 గం.
గొప్ప విడుదల
అసమాన సాహసకృత్యాలు అత్యంత వినోదాలుగల వీరోచిత గాథా చిత్రం
తేజ్ పిక్చర్స్:
"రాకా"
(కొంతభాగం కలర్)

తా॥ ధారాసింగ్, ముంతాజ్, కె.ఎన్. సింగ్, శ్యామ్‌కుమార్, టున్ టున్ షకీలా కాను భూపాలి, కొత్తపాట మధుబాల చెల్లెలు గంగ.
దర్శకత్వం: కేదార్ కపూర్ సంగీతం: దత్తారామ్
జియా మనోహర్
మల్లేపల్లి సికింద్రాబాద్
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
తదుపరిమార్పు:
ఎస్టేట్ - హైదరాబాద్
—మెహత, చోక్‌సీ రిలీజ్

జే ఇంజనీరింగు వర్క్స్ ముందు ప్రదర్శనలు
సికింద్రాబాద్, ఫిబ్ర 9
జే ఇంజనీరింగు వర్క్స్ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా గత ఐదు దినాలుగా నిరాహార దీక్ష పూనిన కార్మిక నాయకుడు శ్రీ కె ఎల్. నరసింహులపట్ల సానుభూతి సూచకంగా యునిటెడ్ మెటల్ వర్క్స్, సైంటిఫిక్ ఇంజనీరింగు వర్క్స్, ఎల్క్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్స్ అండ్ జాంటియా స్టీల్ వర్క్స్‌ల కార్మికులు 2 వేల మంది నిన్నసాయంత్రము ప్రదర్శనలు జరిపారు.

రేపు సా॥ 3-30 గం॥
గొప్ప విడుదల
దేవి ఫిల్మ్స్:
గంగా-కి-లహరెం
(కలర్)

నిర్మాత, దర్శకుడు: దేవిశర్మ
సంగీతం: చిత్రగుప్త
తా॥ సావిత్రి, ధర్మేంద్ర, కిష్టకుమార్ కుమ్ కుమ్, నజీర్ హుసేన్.
సుభాష్- ముషీరాబాద్ హైషిష్ మహల్- అమీర్‌పేట్, హైదరాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30

12వ సంయుక్త వారం

ప్రభాత్ (హైదరాబాద్) ప్యారడైజ్ (సికింద్రాబాద్)
రోజు 3 ఆటలు: 1-45, 6-45, 9-30
రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)
శ్రీ కిష్ణమహల్ - నాగార్జునసాగర్
—ఎస్. ఎస్. ఏ. పి. రిలీజ్

11వ సంయుక్త వారం
నేడే చూడండి

సాగర్ అంజలి
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-15, 6-00, 9-30
—వాణి రిలీజ్

శాశ్వతశాంతి సాధనకు మార్గంచూపే తాష్కెంట్ ప్రకటన

జైపూరు కాంగ్రెసులో కార్యవర్గం ప్రతిపాదించనున్న ముసాయిదా తీర్మానం

జైపూర్, ఫిబ్రవరి 9

ఉభయ దేశాలకూ గౌరవప్రదముగానూ, చిరస్థాయిగానూ ఉండే శాంతిసాధనకు తాష్కెంటు ఒప్పందం ప్రదరు సోపానం కాగలదన్న విశ్వాసాన్ని జైపూర్ కాంగ్రెసులో కాంగ్రెసు కార్యవర్గం ప్రతిపాదించనున్న ముసాయిదా తీర్మానం వ్యక్తం చేస్తున్నది.

జైపూర్‌లో నేటి ఉదయం కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై తొలి తీర్మానముగా తాష్కెంటు ప్రకటన తీర్మానాన్ని ఆమోదించింది నేటి సాయంత్రము ఆర్థిక వ్యవహారాల తీర్మానాన్ని కార్యవర్గం చేపడుతున్నది.

వివాదపరిష్కారానికి బలప్రయోగ పద్ధతిని కాక, శాంతియుత సంప్రదింపుల పద్ధతిని అనుసరించాలని తాష్కెంటు ప్రకటన పేర్కొన్నది. ఇది ఉభయదేశాల మధ్య శాంతి సహకారాల అభివృద్ధికి ప్రాతిపదికను సృష్టిస్తుందనీ, ఆసియాలోని శాంతి శక్తులకు బలం చేకూర్చుతుందనీ ఈ తీర్మానం వివరిస్తున్నది. తాష్కెంటు ఒప్పందాన్ని చిత్తశుద్ధితో ఉభయ పక్షాలు అమలుజరిపితే అది భారత ఉపఖండములో నివసించే అరవయి కోట్ల జనాభాకు శాంతి సౌఖ్యాలను కూర్చగలదని కూడా తీర్మానములో పేర్కొనబడింది.

ఇట్టి ఉత్తమ ఒప్పందాన్ని సాధించినకీ॥ శే॥ లాల్‌బహద్దర్ కృషికి కాంగ్రెసు కార్యవర్గం కృతజ్ఞతాపూర్వక అభివందనల నర్పించింది. ఈ కార్యసాధనలో తోడ్పడిన రష్యా ప్రధాని కోసిగిన్‌ను కూడా ఈ తీర్మానం అభినందిస్తున్నది.

నేటి ఉదయం కాంగ్రెసు కార్యవర్గం మద్యనిషేధ విధానాన్ని గురించి కూడా పరిశీలించింది.

మద్యనిషేధంపై చర్చ

కాంగ్రెసు కార్యవర్గము ఈ ఉదయము రెండున్నర గంటలు సమావేశమైంది.

తాష్కెంట్ ప్రకటనకు సంబంధించిన ముసాయిదా తీర్మానాన్ని విషయ నిర్ణయసభకు పంపేందుకు ఆమోదించిన పిమ్మట ఏ.ఐ.సి.సి. కార్యాలయమువారు మద్యనిషేధాన్ని గురించిన చేక్‌చంద్ కమిటీ నివేదికపై రాష్ట్రాల అభిప్రాయాలను కోరిక రిస్తూ రెండు పేజీల నివేదిక సమర్పించారు కాంగ్రెసు కార్యవర్గము గత జూన్‌లో సమావేశమైనప్పుడు చేక్‌చంద్ నివేదికపై రాష్ట్రాల అభిప్రాయాల్ని సేకరించాలని నిర్ణయించి ఉంది. ఇప్పటికైనా అన్ని రాష్ట్రాల నుండి జవాబులు రాలేదు.

ఎ.ఐ.సి.సి. కార్యాలయ నివేదికపై ఉదయం 40 నిమిషాలు చర్చ సాగింది. మద్యనిషేధాన్ని తప్పక అమలుపరచాలని దృఢాభిప్రాయం గల శ్రీ మురార్జీ దేశాయి కూడా హాజరయినారు. ప్రస్తుత సమావేశంలో సమయం లేనందున మద్యనిషేధాన్ని గూర్చి చర్చించడానికి కాంగ్రెసు అధ్యక్షుడు విడిగా ఒకరోజు నిర్ణయించాలని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి.పి. మిశ్రా సూచించారు. కొన్ని రాష్ట్రాలు మద్యనిషేధ నిబంధనల్ని సడలించినా కాంగ్రెసు కార్యవర్గ దేశంలేనిదే సడలించలేనన్నారు.

ఎ.ఐ.సి.సి. అజెండా

విషయనిర్ణయ సభగా రూపొందగల ఎ.ఐ.సి.సి. సమావేశం రేపు ఉదయం ప్రారంభమవుతుంది. ఈసమావేశానికి అజెండాను కూడా ఈ ఉదయం కార్యవర్గం నిర్ణయించింది. ఫిబ్రవరి 12 నాడు కాంగ్రెసు బహిరంగసభలు ప్రారంభమవుతాయి విషయనిర్ణయసభ ఆమోదించినమీదట అధికార అనధికార తీర్మానాలు కాంగ్రెసు మహాసభ పరిశీలిస్తుంది.

బెంగుళూరు ఎ.ఐ.సి.సి. సమావేశములో గయిశానబడిన నియమావళి నిర్ణయాన్ని కూడా ఈ కాంగ్రెసు మహాసభ ధృవీకరించాలి. బ్లాక్ కమిటీగా గుర్తించడానికి 50 మందయినా సభ్యులుండాలన్న నిబంధన వర్తింప జేయదానన్నది బెంగుళూరు ఎ.ఐ.సి.సి. నిర్ణయం (ప్రస్తుతం ఉండవలసినసభ్యులకనీससంఖ్య25). పటా 6 వేల పైగా ఆదాయము వున్న క్రియాశీల సభ్యులనుండి ఒక శాతం విరాళం వసూలు చేయడాన్ని గురించిన పార్టీ రూలును కూడా రేపు ఎ.ఐ.సి.సి- చర్చిస్తుంది. క్రియాశీల సభ్యులుగా చేరే ముందు వారు తమ ఆదాయాన్ని ప్రకటించాలి- ఎ.ఐ.సి.సి- పరిశీలన జరిగే వరకూ ఈ రూలును వర్తింప జేయరాదని కాంగ్రెసు కార్యవర్గం గత సెప్టెంబరు సమావేశములో నిర్ణయించి ఉంది- దీనిపై నివేదిక సమర్పించేందుకు ఉపసంఘము కూడా ఏర్పాటయింది-

నేడు కార్యవర్గ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిర, ఇతర సభ్యులు, ప్లానింగు కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక మెహతా, శ్రీ యుతులు మోహన్‌లాల్ సుఖాడియా, హరదేవ్‌జోషి, యు- ఎన్- ఢేబర్, వి. కె- కృష్ణమీనన్, వర్ణసింగు, సి- సుబ్రహ్మణ్యం, కాంగ్రెసు కార్యదర్శి టి- మనియన్ హాజరయిన వారిలో వున్నారు.

కాంగ్రెసు కార్యకర్తల నిరశన దీక్షా విరమణ

నల్గొండ, ఫిబ్ర 9

బలవంతాన భూమిశిస్తును వసూలు చేస్తున్నందుకు నిరసనగా రాళ్ళకంపాడు గ్రామంలో ఫిబ్రవరి 2న నిరశన దీక్ష ప్రారంభించిన ఐదుగురు కాంగ్రెసు కార్యకర్తలు కలెక్టరు తోక్కముతో దీక్ష విరమించారు.

నౌకా నిర్మాణం

(మొదటపేజీ తరువాయి)

ఉక్కు కర్మాగారాల ఏర్పాటులో నౌకా నిర్మాణ పరిశ్రమను కూడా ముందుకు నడిపించ గలుగుతున్నదని మహారాష్ట్ర గవర్నర్ అన్నారు.

వైస్ అడ్మిరల్ సోమన్ అభిభాషణ

వైస్ అడ్మిరల్ బి.ఎస్. సోమన్ ప్రసంగిస్తూ 1964లో ఆదనముగా 84 వేల టన్నుల నౌకల నిర్మాణము జరిగిందనీ అయితే ఇందులో 20 వేల టన్నులకు చెందిన పరికరాలే భారత దేశములోనివనీ మిగిలిన 64 వేల టన్నుల నౌకల నిర్మాణానికి విదేశాల నుండి పరికరాలు తెప్పించుకోవలసి వచ్చిందనీ వివరించారు. సాగర ప్రాంతములో పూడికలు తీసి నౌకారవాణాను, నిర్మాణాన్ని హెచ్చించడానికి అనువుగా తగు డెడ్జర్లను సిద్ధము చేసుకొని కేంద్ర అధారిటీ క్రింద నిర్వహించాలని వైస్ అడ్మిరల్ సోమన్ సూచించారు. ఈ పరిశ్రమ నిమిత్తము తొలుత కొంత విదేశీమారక ద్రవ్యము వినియోగించాల్సి వచ్చినా ఆ ద్రవ్యం తిరిగి రాబట్టుకొనే అవకాశాలుండగలవని భారత నౌకాదళాధిపతి అన్నారు. నూతనముగా నిర్మాణ మవుతున్న హోవర్ క్రాఫ్టు రవాణా సౌకర్యాల్ని అధికముగా తీర్చగలదనికూడా ఆయన తెలిపారు. వైగుళూరులోని రక్షణ పరిశోధనల కర్మాగారములో ఇరువురు ప్రయాణము చేయదీలైన 1600 పౌన్‌ల హోవర్ క్రాఫ్టును తయారు చేసినట్లాయన వెల్లడించారు. ఈహోవర్ క్రాఫ్టు నేలమీదను, ఆకాశములోను, జలప్రదేశాలలోనుకూడా రవాణాకు పనికి వస్తుంది. పరిశోధనలకు అభివృద్ధికి అవసరమైన చేయూత ప్రోత్సాహము లభించవలసి వస్తే మన దేశములోనే హోవర్ క్రాఫ్టుల నిర్మాణం మొదలు కాగలదని వైస్ అడ్మిరల్ సోమన్ వెల్లడించారు.

నౌకలవల్ల లాభాల్ని గురించివివరిస్తూ నౌకాదళాధిపతి వైస్‌అడ్మిరల్ సోమన్ సాగరతలంలో సంయాణంచేసే నౌకలు ప్రత్యేకమైనరోడ్లు. మార్గాల అవసరమేమీలేకుండా 4 అడుగుల యెత్తున పేరుకున్న అపరిధాల్ని కూడా తొలగించుకుంటూ మామూలు రోడ్ రవాణా శకటాలకన్నా రెట్టింపు వేగంతో సంయాణ చేయగలవన్నారు. నౌకా నిర్మాణంలోను, నౌకారవాణాలోను ప్రగతి కనువైన పరిశోధనల్ని జాతీయ స్థాయిలో జరుపడానికి ఒక పరిశోధనా యంత్రాంగాన్ని యేర్పాటు చేయాలనీ ఇది డిపార్టుమెంటల్ పరిధిలో నడిచేదికాదనీ వైస్ అడ్మిరల్ సోమన్ సూచించారు.

....

శాస్త్ర చరిత్ర వ్యవహారాల ఉర్దూ తెలుగు అకాడమీ

హైదరాబాద్, ఫిబ్ర 9

శాస్త్ర, చరిత్ర వ్యవహారాల తెలుగు, ఉర్దూ అకాడమీ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగి తిరిగి అధ్యక్షులుగా డా॥ బి. రామకృష్ణరావును ఎన్నుకున్నారు. ఎన్నికైన ఇతర కార్యకర్తలు వీరు: ఉపాధ్యక్షులు మామిడి పూడి వెంకటరంగయ్య, హాబీబుర్ రహమాన్, ప్రధాన కార్యదర్శి కె బాలేందు శేఖరం. కోశాధిపతి డా॥ యస్. బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శులు-డా॥ యస్. వి సుబ్బారావు, డా॥ నరోజినీరేగాని, డా॥ యస్. యం, మోహిసిన్ అలిదీ, మరో 15 గురు కార్యవర్గ సభ్యులు.

అతిశీతలతవల్ల ప్రజా జీవన స్తంభన

స్టాక్‌హోం, ఫిబ్ర 9

ఆర్కెటిక్ ప్రాంతపు అతిశీతల వాయువువల్ల ఇచ్చటి ప్రదేశంలోనుదువిపరీతముగా మంచుకురుస్తున్నది జలాశయాలన్నీ గడ్డకట్టుకుపోతున్నాయి. ఉష్ణోగత మైనస్ 40 డిగ్రీల సెంటిగ్రేడు దిగజారినందున నిర్మాణపు పనులన్నీ ఆగిపోయినవి. సిమెంటును వేడిచేసే స్టీమ్‌బెట్‌లు మంచుతో నిండిపోతున్నవి. ఇండ్లన్నీ మంచుతో కప్పుకొని పోతున్నాయి. వేలకొలదిపశువులు చలికి గడ్డకట్టుకోపోకుండా కాపాడబడినవి. పాలు, వీరు మొదలగు పానీయాలన్నీ గడ్డకట్టుకోపోయాయి.

ఇందిరా నివాసదన్‌లో ఈ నెల 7వ తేదీన శ్రీమతి రాఘవమ్మ బహ్మానందరెడ్డి గ్రామలక్ష్మి శిక్షణ పొందినవారికి బహుమతుల పంచారు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

హోచిమిన్‌కు రాష్ట్రపతి హామీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9

జెనీవా ఒప్పందానుసారం వీట్నాం అంతర్జాతీయ కమిషన్ అధ్యక్షదేశముగా భారతదేశం తన కర్తవ్యాన్ని తప్పక నెరవేర్చుతుందని ఉత్తరవీట్నాం తద్ధ్యక్షుడు హోచిమిన్‌కు భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ హామీ పంపారు.

డా॥ హోచిమిన్, డా॥ రాధాకృష్ణకు 16దినాల క్రితం వీట్నాం వ్యవహారంపై ఒక సందేశం పంపి ఉన్నారు ఆసందేశంలోని అంశాలు ఏమిటో తెలుపాలిందిగా అమెరికా కూడా భారతదేశాన్ని అభ్యర్థించింది. (వార్త విడిగా ఇవ్వబడింది-సం॥) వీట్నాం సమస్య శాంతియుత పరిష్కారానికి అనువుగా ఒక ప్రాతిపదిక లభించక పోదన్న ఆశాభావాన్ని రాష్ట్రపతి డా. రాధాకృష్ణ తమ జవాబు సందేశంలో వెల్లడించారు.

హోచిమిన్ సందేశం జనవరి 24 తేదీనహానయిలోని భారతకాన్సులేట్ జనరల్ ద్వారా రాష్ట్రపతికి పంపబడింది. ప్రస్తుత వీట్నాం పరిస్థితుల్ని వివరిస్తూ హోచిమిను జెనీవా ఒప్పందం ప్రకారం అంతర్జాతీయ కమిషన్ అధ్యక్ష దేశంగా ఇండియా తన కర్తవ్యాన్ని నెరవేర్చాలని ఆశించాడని భారత ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ వ్యక్తం చేశారు.

సచివాలయ సాంస్కృతిక సంఘం

మైసూరు రాష్ట్రంలో విజ్ఞాన పర్యటన

హైదరాబాదు, ఫిబ్ర 9

ఆంధ్రప్రదేశ్ సచివాలయసాంస్కృతికసంఘంఆధ్వర్యాన వందమంది రాష్ట్రోద్యోగులు ఈనెల 6 నుండి 14 వరకూ మైసూరు రాష్ట్రంలో విజ్ఞాన యాత్రకు బయలుదేరి వెళ్ళారు. వీరు మొత్తం 1500లుమైళ్ళదూరం ఆర్-టి-సి- ప్రత్యేకబస్సుల్లోపర్యటిస్తారు ఈ విజ్ఞానయాత్రకు వెళ్ళేవారికి ఆర్థిక సహాయం, ప్రత్యేకసెలవును మంజూరు చేస్తూ రాష్ట్రప్రభుత్వం ప్రోత్సాహమిచ్చింది ఈఉద్యోగ పర్యటకుల బృందంవెంట సాంస్కృతిక సంఘఉపాధ్యక్షులు శ్రీ వి. వి. మాణిక్యాలరావు వెళ్ళారు.

1964 వసంబరులో ఇటువంటి విజ్ఞానయాత్రనే మహారాష్ట్ర పర్యటనను ఆంధ్రప్రదేశ్ సచివాలయ సాంస్కృతికసంఘం నిర్వహించిఉంది. 1965 డిసెంబరులో సంఘసభ్యులు భద్రాచలయాత్రకూడా జరిపారు-

రాష్ట్రప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ కె-ఎన్- అనంతరామన్ ఈ సాంస్కృతికసంఘం అధ్యక్షులు.

పోలిష్ వాణిజ్య ప్రతినిధివర్గం

1966 వాణిజ్యాన్ని గూర్చి సంప్రదింపులకు

న్యూఢిల్లీ, ఫిబ్ర 9

భారత, పోలెండు దేశాలమధ్య కుదిరిన వాణిజ్యఒప్పందం అనుసరించి 1966 లో నిర్వహించవలసిన వాణిజ్యముగురించి పథకం రూపొందించుటకానికి పోలెండునుంచి అరుగురు సభ్యులుగల అధికారప్రతినిధివర్గంఒకటి నిన్న ఢిల్లీ చేరుకుంది. పోలిష్ ప్రభుత్వములో విదేశ వాణిజ్య మంత్రిత్వశాఖలో ఒప్పందాల విభాగాల డైరెక్టర్ శ్రీ మసూజ్ దీనికి నాయకులు. పోలిష్ ప్రభుత్వంలో విదేశ వాణిజ్యశాఖమంత్రి ఈ నెలాఖరులోగా వస్తారు. అప్పుడు 1966లో వాణిజ్యానికిసంబంధించిన ఏర్పాట్లు పూర్తి అవుతాయి.

గతసంవత్సరం భారత-పోలెండు దేశాలమధ్య 19 కోట్ల రూపాయల మేరకు వ్యాపారం జరిగింది.

....

పోలీస్ స్టేషన్‌ల టెలిఫోను

హైదరాబాద్, ఫిబ్ర 9

ఫిబ్రవరి 9వ తేదీన ఉదయము 7 గంటల నుండి నగరములోని పోలీసు స్టేషన్‌ల టెలిఫోను నంబర్లు మార్చబడాయని ప్రజలకు తెలియజేయబడుతున్నది. నేటి ఉదయము 7 గంటలకు ప్రారంభించబడిన ఒక పి.ఎం.బి.యక్స్ ద్వారా అన్ని పోలీసు స్టేషన్‌లకు నగర పోలీసు అధికారులకు కనెక్షను యివ్వబడగలదు. ఈ పి. యమ్. బి. యక్స్ నెంబరు 80191.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
కార్యదర్శి కార్యాలయం
తేదీ: 9-2-1966

వాయిదాబడినట్టి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశము 1966 ఫిబ్రవరి 10, 11, 12 తేదీలు అనగా గురు శుక్ర, శనివారములు దారువఫాలోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో పగలు 3 గంటల నుండి జరుగుతుంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1966-67 బడ్జెట్ అంచనాలపై స్టాండింగ్ కమిటీ సిఫారసులు ఈ సమావేశంలో పరిశీలింపబడుతవి.

కార్యదర్శి

తప్పక చూడండి తప్పక చూడండి
సహజమైన సెట్టింగులు, కలర్ ఫోకసింగ్ లైట్లు, మృదు మధురమైన సంగీతం హృదయమును రంజింపజేయు డ్యాన్సులు
సినీ నటీనటుల బృందంతో మహోజ్వల
నాటకప్రదర్శనం
నాగభూషణం సమర్పించు
రచిఅర్టు థియేటర్స్ (రిజిస్టర్డు) వారిచే
"కలికాలం"
సినీ నటీనటులు: శ్రీ నాగభూషణం, శ్రీమతి సీత అండ్ పార్టీ.
తేదీలు:
12-2-66 నిజామాబాద్: శిర్నపల్లిఘడిలో
13-2-66 బోధన్: దేశ్‌ముఖ్ ఘడిలో

రేపే మ॥ 12 గం. విడుదల
"మేల" "బైజుబావరా" "షబాబ్" చిత్రముల తర్వాత
నౌషాద్
యొక్క శ్రవణపేయమైన సంగీత బాణీలతో చిత్రీకరించిన
సంగీతమయ చిత్రం....
ప్రణయ సన్నివేశాలు, అత్యంత అనుమానాస్పద ఘట్టాలుగల
వినోదాత్మక చిత్రం.....
ఎస్. ఎస్. ఎ. ఫిలిమ్స్:
సాజ్ ఔర్ ఆవాజ్
(ఈస్ట్‌మన్ కలర్)



తా॥ జాయ్‌ముఖర్జీ, వైజయంతి, కన్హయ్యలాల్, నిరంజన్ శర్మ, సింధు, అసిత్‌సేన్, లీలామిశ్ర, సబితా ఛటర్జీ, కుమారి పద్మ, ముమ్‌తాజ్ బేగమ్.
దర్శకత్వం: సుబోధ్ ముఖర్జీ (మేటిదర్శకుడు)
సంగీతం: నౌషాద్ (సంగీతనిధి)
పాటలు: షకీల్ బారాబన్‌కవి
రాయల్ హైదరాబాదు ఆషా హైదరాబాదు నటరాజ్ సికింద్రాబాదు
శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-00, 3-00, 6-15, 9-30
అడ్వాన్సు బుకింగ్:
రాయల్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. మధ్యన
ఆషా : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. మధ్యన
నటరాజ్ : ఆటల సమయములలో.

—ధనలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

రేపు 2-30 గం॥ గొప్ప విడుదల
రిపబ్లిక్ ప్రొడక్షన్స్:
"బొబ్బిలి యుద్ధం"
నిర్మాత, దర్శకుడు: సీతారాం
సంగీతం: ఎస్. రాజేశ్వరరావు
తా॥ ఎన్. టి. రామారావు, భానుమతి, అమ్మ, ఎస్. వి. రంగారావు.
రాహత్ మహల్ - ముషీరాబాద్ (హై)
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

Edited printed and published by N. Narothama Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing Press Hyderabad